
సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 1 । జనవరి । 2023



71.710 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారానికి 71.710 టీఎంసీలు ఉన్నాయి. 5,070 క్యూసెక్కుల వరద వస్తోంది. పెన్నార్ డెల్టాకు 2,520, ఉత్తరకాలువకు 450, కండలేరుకు 1600, దక్షిణకాలువకు 300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.56,650
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,060
3 శాతం జీఎస్టీతో	రూ.5,212
నవర (8 గ్రా)	రూ.41,696

గరిష్టం/కనిష్టం 30.6 /25.9

వాతావరణం

జిల్లాలో ఆదివారం వాతావరణం పొడిగా ఉంటుంది. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా, రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి. గాలిలో తేమ 70 శాతం ఉంది.

చంద్రబాబు రాజకీయ ఉగ్రవాది

- జిల్లా పర్యటనకు వచ్చి ఎనిమిది మంది ప్రాణాలు తీశాడు
- అధికారంలో ఉన్నప్పుడు ఏమి పీకావు
- మళ్లీ వస్తే మరోసారి ప్రజలకు వెన్నుపోటు తప్పదు
- మేనిఫెస్టోను దొంగలించిన గజదొంగ
- మద్యం కావాలంటే బాబు రావాలి అనడం సిగ్గు చేటు
- చంద్రబాబు తీరుపై మంత్రి కాకాణి ఫైర్



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు (సెంట్రల్): ఉగ్రవాదులు తమ స్వార్థం కోసం ప్రజలు ప్రాణాలను హరిస్తున్నట్లుగా చంద్రబాబు కూడా తన రాజకీయ ప్రచారం కోసం అమాయకులను బలి తీసుకుంటున్నాడని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నెల్లూరు జిల్లా పర్యటనలో చంద్రబాబు ఎనిమిది మందిని బలి తీసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలను ఇప్పుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడుగుతున్నారన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల వ్యవసాయాన్ని ధ్వంసం చేసి, రుణమాఫీ పేరుతో రైతులను అప్పుల పాల్జేసి ఇప్పుడు వారికి తానే మేలు చేశాని చెప్పుకోవడానికి సిగ్గు ఉండక్కర లేదా అన్ని ప్రశ్నించారు.

అధికారంలో ఉన్నప్పుడు ఏమి పీకావ్

తాను మళ్లీ అధికారంలోకి వస్తే అది చేస్తా.. ఇది చేస్తా అని ఇప్పుడు ప్రగల్భాలు పలికే చంద్రబాబు ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఏమి పీకావని నిలదీశారు. అప్పుడు చేయలేనిది ఇప్పుడు చేస్తానని ఈ వెన్నుపోటు బాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దగదర్తి ఎయిర్‌పోర్టు స్థలం వద్దకు వెళ్లి తాను అధికారంలోకి వచ్చి ఉంటే ఏదో చేసేవాడని చెప్పడానికి కాస్త అయినా సిగ్గు ఉందా అని నిలదీశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడానికి రెండు వారాల ముందు వచ్చి తాత్కాలిక శిలాఫలకాలు ఆవిష్కరించి చేతులు దులుపుకున్న బాబుకు ఎయిర్‌పోర్టు గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. సంగం, నెల్లూరు బ్యారేజీలను ఐదేళ్ల కనీసం పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్లలో పూర్తి చేశారన్నారు. తాను చేయలేకపోయానని రైతులకు క్షమాపణ చెప్పి జగన్‌మోహన్‌రెడ్డిని అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం విచారకరమన్నారు. గతంలో ధాన్యం కొనుగోళ్లలో మోసాలు, నీరు–చెట్టు దోపిడీ, రూ.30 కోట్ల పసుపు కుంభకోణం వంటివి నీ హయాంలో జరిగాయనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.

మద్యం కావాలంటే బాబు రావాలా..!

14 ఏళ్ల సీఎం అని చెప్పుకునే చంద్రబాబుకు కనీసం ఏ విధంగా మాట్లాడాలో తెలియకపోవడం సిగ్గు చేటుగా ఉందన్నారు. మద్యం కావాలంటే బాబు రావాలని అంటారా? అని నిలదీశారు. నీ రాజకీయ అవసరాల కోసం ప్రజలను మద్యానికి బానిసలుగా మార్చాలనుకోవడం నీ నీచపు బుద్ధికి నిదర్శనమన్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో కనీసం సరిపడా బందోబస్తు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు చంద్రబాబుకు కావాల్సినంత బందోబస్తు ఇస్తున్నామన్నారు. అయినా ఇష్టమొచ్చినట్లు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు.

ఓడిపోయిన వ్యక్తికి మంత్రి పదవి

వ్యవసాయం గురించి మాట్లాడే అర్హత బాబుకు ఉందా ప్రశ్నించారు. ఐదు సార్లు ఓడిపోయిన వ్యక్తికి గతంలో వ్యవసాయశాఖ మంత్రి పదవి ఇచ్చి మిల్లర్ల వద్ద ముడుపులు తీసుకుని రైతులకు ద్రోహం చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని గుర్తుచేశారు. బాబు పాదం మోపితే కరువు విలయతాండం చేస్తుందన్నారు. ప్రస్తుతం రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. గతంలో మాదిరి మిల్లర్ల వద్ద ముడుపులు తీసుకునే సంస్కృతి ఎక్కడా లేదన్నారు. రైతులు ప్రశాంతంగా విత్తనాలు, ఎరువులు తీసుకుంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా ఎవరి జోక్యం లేకుండా జరిగిపోతుందన్నారు.

ముగిసిన జిల్లా స్కూల్ గేమ్స్ జట్ల ఎంపికలు



స్విమ్మింగ్ ఎంపికలకు హాజరైన క్రీడాకారులతో పీఈటీలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు హాజరయ్యే అండర్–14, 17 వివిధ క్రీడాంశాల జిల్లా జట్ల ఎంపికలు శనివారం ముగిశాయి. నాలుగు రోజుల పాటు ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ ఎంపికల్లో సుమారు 600 మంది క్రీడాకారులు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారని జిల్లా పాఠశాలల క్రీడాసమాఖ్య కార్యదర్శి నందిమండలం విజయ తెలిపారు. ఆయా తేదీల్లో ఆయా ప్రాంతాల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్లను ఎంపిక చేశామన్నారు. ఆర్‌ఐపీఈ షేక్ మహ్మద్‌బాషా, సెట్నల్, డీఎస్‌ఏ సీఈఓ పుల్లయ్య, చీఫ్ కోచ్ ఆర్కే ఎతిరాజ్, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, పి.థామస్‌పీటర్ సెలక్షన్ కమిటీ సభ్యులు ఈ ఎంపికలు నిర్వహించారు.

సస్పెన్షన్‌కు గురైన ఎంపీడీఓ వీరంగం

ఇందుకూరుపేట: ఎంపీడీఓగా పని చేస్తూ సస్పెన్షన్‌కు గురైన రఫీఖాన్ శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీరంగం సృష్టించాడు. గతంలో మహిళా పంచాయతీ కార్యదర్శితో అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆయన్ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అయితే శనివారం పూటుగా మద్యం తాగిన రఫీఖాన్ మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని అధికారులు, సిబ్బందిపై చిందులు తొక్కారు. తన సస్పెన్షన్‌కు కారణమైన మహిళా కార్యదర్శిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అంతుచూస్తానని రచ్చరచ్చ చేశాడు.

ప్రజలకు మరింత చేరువకావాలి




చిన్నబజారు ఇన్‌స్పెక్టర్ సురేంద్రబాబుకు, డీసీఆర్‌బీ సిబ్బంది శ్రీనివాసులకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఎస్పీ

- మెరుగైన శాంతిభద్రతలు అందించాలి
- ఎస్పీ సీహెచ్ విజయారావు

నెల్లూరు(క్రైమ్): నూతన సంవత్సరంలో పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువచేయాలి. మెరుగైన శాంతిభద్రతలు అందించేందుకు కృషి చేయాలని ఎస్పీ సీహెచ్ విజయారావు సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఆయన నెలవారీ నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేషన్ల వారీగా కేసుల పురోగతి, రికార్డులను పరిశీలించారు. పలు స్టేషన్లలో కేసులు పెండెన్సీ ఉండటంతో వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం చేసి తామున్నామన్న భరోసా కల్పించాలన్నారు. కేసులు, నిందితుల అరెస్ట్‌లు, చార్జిషీట్ దాఖలు, నాన్‌బెయిల్‌బుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచుకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కేసు నమోదు చేసిన వెంటనే దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేసి కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా చూడాలన్నారు. విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలు, పగటి, రాత్రి గస్తీలను ముమ్మరం చేసి నేరాలు జరగకుండా కట్టడిచేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని కేసులను ఛేదించాలన్నారు. సెబ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్య కలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. రౌడీషీటర్లు, పాతనేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. జైల్‌మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. సైబర్ నేరాలు, ఫేక్ లోన్‌యాప్స్, ఎల్‌హెచ్‌ఎంఎస్, దిశయాప్‌లపై అవగాహన కల్పించాలన్నారు. అందరం కలిసికట్టుగా నూతన సంవత్సరంలో నేరాలను పూర్తిస్థాయిలో కట్టడి చేద్దామన్నారు. గతేడాది కేసుల ఛేదన, నేరనియంత్రణ, వీవీఐపిల బందోబస్తు, కేసుల పెండెన్సీ తగ్గింపు తదితరాల్లో ప్రతిభ కనపరిచిన పోలీ సు, సెబ్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు డి. హిమవతి, శ్రీనివాసరావు, ప్రసాద్, సెబ్ జాయింట్ డైరెక్టర్ కె. శ్రీలక్ష్మి, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

పొదుపు సభ్యులకు సుస్థిర జీవనోపాధి

- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్
- డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి

నెల్లూరు (అర్బన్): జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 42 వేల స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లో ఉన్న పొదుపు మహిళలందరికీ సుస్థిర జీవనోపాధి కల్పించడమే ధ్యేయంగా కృషి చేస్తామని డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి తెలిపారు. ఆయన శనివారం డీఆర్‌డీఏ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2023లో పొదుపు సభ్యులకు నెలకు కనీసం రూ.10 వేల నుంచి రూ.15 వేల ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. తాము కల్పిస్తున్న జీవనోపాధులు కారణంగా జాతీయ స్థాయిలో డీఆర్‌డీఏకి స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఈ అవార్డును కష్టపడి లక్ష్యాలు సాధించిన ప్రతి ఒక్క సిబ్బందికి అంకితమిస్తున్నామన్నారు. స్త్రీనిధి, వైఎస్సార్ చేయూత, సున్నావడ్డీ ఇలా పలు పథకాల ద్వారా పొదుపు మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. తాము ప్రభుత్వ పరంగా జిల్లాలో పొట్టేళ్ల పిల్లల పంపిణీ, పెరటి కోళ్ల పంపిణీతో పాటు చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ప్రతి మహిళకు ఆర్థిక చేయూత నిస్తామన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు సాయం చేస్తామన్నారు. కృష్ణపట్నం వద్ద ఉండే పామాయిల్, నూనె కర్మాగారాలతో



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి


టైఅప్ అయ్యాయమన్నారు. వారి ద్వారా పొదుపు మహిళలకు తక్కువ ధరకే వంట నూనెను సరఫరా చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక మాల్‌ను ఏర్పాటు చేసి తక్కువ ధరకే నిత్యావసర సరుకులు అందిస్తామన్నారు. ఇతర పథకాలకు సంబంధించి మహిళలకు పరిశ్రమల స్థాపన పరంగా శిక్షణ సైతం ఇప్పిస్తామన్నారు. నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వం వైఎస్సార్ పింఛన్ కానుకను రూ.2,750లకు పెంచిందన్నారు. జిల్లాలో ఉన్న 3.4 లక్షల మందితో పాటు ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 12,332 మందికి పెంచిన పింఛన్‌ను నూతన సంవత్సర కానుకగా 1వ తేదీన ఇస్తున్నామన్నారు. మరో 12 వేల మందికి పింఛన్ రద్దు కాకుండా ఉండేందుకు కారణాలు తెలపాలని నోటీసులు పంపామన్నారు. అందులో విచారణ చేసి 8 వేల మందికి పింఛన్లు కొనసాగుతున్నాయన్నారు. వీరికి కూడా 1వ తేదీ పింఛన్ ఇస్తామన్నారు. మరో 2,700 మంది లబ్ధిదారులను అనర్హులుగా గుర్తించామన్నారు. మిగతా దరఖాస్తులు పరిశీలించాల్సి ఉందన్నారు. అర్హత ఉన్న వారు నేరుగా సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పింఛను మంజూరు చేస్తామన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	: రూ.138
లేయర్ (లైవ్)	: రూ.85
బ్రాయిలర్ చికెన్	: రూ.240
స్కిన్‌లెస్ చికెన్	: రూ.264
లేయర్ చికెన్	: రూ.145

పొదలకూరు నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి	: రూ.17
సన్నవి	: రూ.11
పండ్లు	: రూ.4

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

- 10th/ Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA,M.Com,MSC,MCA, MBA, MLIS Dip,B.Tech, M.Tech,M.Phil, Ph.D., BNYS,BPTపూర్తి చేసుకోవచ్చు.9030030125. [T-1888]
- 10th,Inter,BA,B.Com,B.Sc, BCA, MA, M.Com, M.Sc, MCA, Diploma, B.Tech, BLISC, MLISC-RIPS. చాకలి వీధి, నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 80080 10144. [NA-5068]

REAL ESTATE

- ధనలక్ష్మీపురం, కాకుపల్లి, సింధూ తపోవన్, యం.జి.బ్రదర్స్, అగ్రిగోల్డ్, పార్థసారథి, ఆదిత్య, అపోలో లేఅవుట్‌లలో ప్లాట్లు కొనబడును. వివరములకు సంప్రదించండి: 98664 10052. [NA-5205]
- కాకుపల్లి నుండిచిన్న చెరుకూరుకు పోవు రోడ్డు లో ఉన్న లేఅవుట్‌లలో ఫ్లమ్ కాస్ట్, ఎం.జి.బ్రదర్స్ సుమిత్రానగర్, సింధు తపోవనం, అగ్రిగోల్డ్ లే అవుట్‌లలో ప్లాట్లు అమ్మదలచిన 94946 47066. [NA-21538]
- నెల్లూరు,ఉస్మాన్‌సాహెబ్‌పేట,కోదండరామపురం మహాలక్ష్మీగుడి వీధిలో 20అం॥ల పడమర వాకిలి గలస్థలం అందులో 5అం॥లు ఇల్లు అమ్మబడును. 1అం॥ రూ.2,50,000/-లు. 91774 79509. [NA-21529]
- స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, అర్.కె, విజయలక్ష్మీ,కావేరి, సిరి లే అవుట్లలోని ప్లాట్‌లు కొనబడును, అమ్మబడును. 98494 89529. [NA-10377]
- శ్రీనివాసకన్సల్‌టెన్సీ:మహావీర్, క్రిష్ణవేణి, త్రివేణి, ప్రశాంతి,వసుధ, RK, MK, హనుమగిరి, విజయలక్ష్మీ,పార్థ,జనచైతన్య,అపోలో,ఆదిత్య,ద్వారకామయి లలో ప్లాట్లు కొనబడును. సంప్ర: 90004 34754. [NA-21508]
- నెల్లూరులోని అన్ని లే అవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-21539]

FLAT FOR SALE

- 2BHK, 1260 Sft For Sale East Facing Ritwik Enclave. for more details contact : 91006 66699. [NA-21496]
- 2BHK, 1325 Sft. East Facing, 3BHK 1685 Sft. North Facing, Flats for Sale opp: Hanuman Temple, ISKON Temple Road Nellore. Ph: 9989926090 [H-792761]
- నెల్లూరు పొదలకూరురోడ్డు నిప్పో సెంటర్ లోని సాయిబాబాగుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructions వారు నిర్మిస్తున్న Pride Avenue అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ జరుగుతుంది. 3BHK, 2BHK Flots Sales కు గలవు. జనవరి 2023 కు Opening ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 94402 76429, 72076 10944. [NA-21450]
- నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట RSR స్కూలు ఎదుట 1500 చ॥అ॥ గోడౌన్ బిల్డింగ్ (నెలకు రూ. 15వేలు బాడుగ వచ్చును) అమ్మకం. ధర: రూ. 68లక్షలు. నెల్లూరు పొదలకూరు రోడ్ నేతాజీనగర్ 4వ వీధిలో 1100 చ॥అ॥ 2బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్ అమ్మకం.ధరరూ.3లక్షలు(లోను వచ్చును) సంప్రదించండి: 98499 98917, 99662 20434. [NA-2377]

FOR SALE

- నెల్లూరు నగరంలో ప్రభుత్వ గుర్తింపు గల ఇంగ్లీష్ మీడియం స్కూలు కొనదలచినవారు సంప్రదించండి: 63009 57978. [NA-5204]

HOUSE FOR SALE

- హరనాథపురంలోని సిల్వర్‌హోక్స్ స్కూలు దగ్గర గృహప్రవేశనకు సిద్ధంగా ఉన్న 2BHK న్యూ హౌస్ with కారు పార్కింగ్ సౌకర్యంతో అమ్మబడును. సంప్ర॥ 99890 60890, 76608 34505. [NA-21536]

PLOT FOR SALE

- 484/260/230/110 Ankanas Plots Available for Sale at Harinathpuram Ext. Opp: VBR School, Nellore Cont: 9989926090. [H-792762]
- బుచ్చిరెడ్డిపాళెం నుడా పరిధిలో 20 అంకణముల ప్లాట్స్. రూ. 6,00,000 అమ్మబడును. సంప్రదించండి: 63006 92596, 80081 64174. [NA-1227113]
- జనవరి 1 లో బుక్ చేసుకొన్నవారికి 5 గ్రాముల బంగారం ఉచితం. నరుకూరుసెంటర్‌కు దగ్గరలో అంకణం 55వేలకే అమ్మబడును. సంప్రదించండి: 62814 11178, 91214 52347. [NA-10389]
- నెల్లూరుకి 10 కి.మీ. దగ్గర DTCP NUDA Aproved (Grated Comunity) ప్లాట్స్ సేల్ చేయబడును. క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. సంప్రదించండి: 6309437221. [N-792476]
- నెల్లూరు కార్పొరేషన్ 2వ వార్డు నరుకూరు సెంటర్ ప్రక్కనే DTCP లే అవుట్‌లో 19 అంకణాల తూర్పు ప్లాటు అమ్మకానికి కలదు. కావలసిన వారు సంప్రదించండి: 9381243199. [NA-21547]
- నెల్లూరు సిటీలో ఇస్కాన్ సిటీ-1ప్లాటు, బాలాజీ నగర్-2ప్లాట్లు, ధనలక్ష్మీపురం-2ప్లాట్లు. Other Areas- 8ప్లాట్లు అమ్మబడును. సంప్రదించండి: 9441413988. [NA-11345]
- పోతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో NUDA లే అవుట్ నందు 25అం॥లు ప్లాట్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 99088 79397. [NA-21518]
- నెల్లూరు జిల్లా ఆత్మకూరు సమీపంలో బాంబే హైవేని ఆనుకుని 3సం॥లు వయస్సు కల్గిన ఎర్ర చందనం చెట్లతో కూడిన ప్లాట్లు 2లక్షల నుండి ప్రారంభం. సంప్ర: 93980 12243. [NA-21528]
- పోతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో నూతన NUDA లే అవుట్ నందు 25అం॥ల ఈస్ట్, వెస్ట్ ప్లాట్లు సేల్స్‌కు కలవు. వివరములకు సంప్రదించండి: 78938 16550. [NA-21537]
- నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ అపోలో హాస్పిటల్, రాంజీనగర్5వవీధిలో17అం॥స్థలంధర:68లక్షలు, 34అం॥స్థలం ధర:రూ 1కోటి 28లక్షలు అమ్మకం. నెల్లూరు అల్లీపురం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇంటి ఎదుట భగవాన్ వెంకయ్య స్వామి లే అవుట్‌లో 24 అం॥ స్థలం అమ్మకం . ధర : రూ 17లక్షలు. 9849998917, 9966220434. [NA-2377]

TO-LET

- For Office Use Ground Floor (1400sft) Near Central Bank of India- B.V. Nagar- Nellore. PH: 9885379299, 8500853929 [C-789487]
- మాగుంటలేఅవుట్ YSR పార్టీ ఆఫీసు ప్రక్కన మాన్విమెన్షన్ నందు 3వ ఫ్లోర్ కమర్షియల్‌కు (2000Sft)అన్ని వసతులతో బాడుగకు కలదు. సంప్రదించండి:9440808401,8125134535. [NA-21540]
- నెల్లూరు, పొగతోట నందు గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1&2 అంతస్థులు మొత్తం 16అంకణములు కట్టబడి కలిగిన కమర్షియల్ గృహము హస్పిటల్స్‌కు, ఆఫీసులకు బాడుగకు కలదు. 89677 12882. [N-1230075]
- కమర్షియల్(G+1=4500Sft) బ్యాంక్,హాస్పిటల్, ఆఫీసు, కిడ్స్ స్కూల్, సూపర్ మార్కెట్ అనుకూలమైనది అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ దగ్గర బాలాజీ నగర్, నెల్లూరు. సంప్ర: 99855 07507. [NA-21501]

SERVICES

- బ్యూటీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5051]

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786652]

HEALTH CARE

- Yoga : మీ ఇంటి వద్దనే యోగా థెరపి ద్వారా అధికబరువుసైనస్,బి.పి.,షుగర్,ఆస్తమా, అనేక నొప్పులు,థైరాయిడ్,PCODమహిళా సమస్యలు తగ్గించబడును. ప్రసన్న. 93914 91052. [NA-21456]

RHEUMATOLOGY

- డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-387]

TOURS & TRAVELS

- గంగా పుష్కరాలు స్పెషల్ యాత్రలు: ఏప్రిల్ 2023 & సంపూర్ణ శ్రీలంక రామాయణ యాత్ర రూ.55000/-. సంప్ర: శ్రీసాయి కృష్ణ టూర్స్ & ట్రావెల్స్. 9494570777, 9989970777. [NA-5165]

WANTED

- Req. Sales Exe. for AP, Exp 2 Y: Unipatch Rubber Ltd (Omni), Mail to sbr1@unipatch.com [HA-7818]
- Wanted Staff:Telecallers(F)-4, Receptionist(F)-2, Marketing Executives(M) - 7, Admins(F)-2,Wardens (M&F)- 4, Accountant (M/F) - 2. Contact: 90303 18060. [NA-11347]
- Urgent Requirement For A Reputed Company (NUZ CAREER) General Workers, Welders, Plumber, Electrician, Mason, Painters, Packing Hotel / Hospital Cooks, Kitchen Helper's, Cleaners, Waiter's, Delivery Boys, Light & Heavy Drivers, Nurses, Housemaids, Both Male & Female Workers,10th pass / Fail. Ph : 78010 72347 [V-6022]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776229]
- అకౌంట్ సెక్షన్ నందు అనుభవం ఉన్న లేడీస్ కావలెను. వివరములకు సంప్రదించండి: 93986 44232, 94454 54786. [NA-21546]
- సెక్యూరిటి హెడ్ గార్డ్స్/ గార్డ్స్ (11వేలు /10వేలు జీతం) నెల్లూరు టౌన్‌కి అర్జంటుగా కావలెను. వివరములకు సంప్రదించండి: 90102 14397, 79899 96039. [N-792479]
- ఔట్ సోర్సింగ్‌కార్మికులు, నెల్లూరు APSRTC డిపో1 లో వాహనాలు పార్క్ చేయడానికి హెవీ లైసెన్స్‌లు ఉన్న డ్రైవర్లు, బస్సులను కడగడానికి లేబర్ కావలెను. సంప్ర: 90521 82103. [N-792480]
- అనుభవం గల స్టాఫ్ నర్సులు (M/F) డ్రైవర్లు (M) ఫార్మసిస్ట్‌లు,F/M 2No.వెంటనే కావలెను. వివరములకు సంప్రదించండి: 9346239239. [N-792481]
- మాసంస్థతరపునప్రముఖ కంపెనీలకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు/గార్డ్స్‌గాపనిచేయుటకుఅనుభవము ఎత్తు 5.6, 35సం॥లోపు 20 మంది కావలెను. జీతం:15-18వేలు.9348053188,9247106135. [N-792482]
- మా ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు ఆర్థిక రంగం మరియు బంగారము పై అనుభవం కలిగిన వారు & ఫ్రెషర్స్(Male) ఎగ్జిక్యూటివ్, & (Female)టెలికాలర్స్ కావలెను. 91500 61325. [NA-5200]
- టెలికాలర్ కావలెను. నెల్లూరు, చిల్డ్రన్స్‌పార్క్ రోడ్డులోని ప్రముఖ రెడ్ శాండల్ అగ్రో ఫామ్ కంపెనీలో పని చేయుటకు కావలెను. జీతం: 15000/-. సంప్రదించండి: 9966799916. [NA-21541]
- మార్కెటింగ్ మేనేజర్స్ (Male) కావలెను. (10గం॥ డ్యూటీ 20వేలు జీతం + 10వేలు ఇన్సెంటివ్స్&TA) Qlf : డిగ్రీ-PG, Age : 30-40, Mega Mart, BV Nagar. 76800 77931. [NA-5206]
- సెక్యూరిటీ ఫీల్డ్‌లో మార్కెటింగ్ & ఆపరేషన్స్ లలోఅనుభవమున్నఫీల్డ్‌ఆఫీసర్‌కావలెను. 30వేలు జీతం+ 20వేలు ఇన్సెంటివ్స్ & TA, DA. Mega Force Security, BV Nagar. 76800 77930. [NA-5207]
- సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. (8గం॥ డ్యూటీ-12వేలు, 10గం॥ డ్యూటీ -15వేలు జీతం) Qlf : 10th - Degree, Age : 20-30, Mega Mart, BV Nagar. Cell : 76800 77931. [NA-5208]
- నెల్లూరు,హరనాధపురం మెయిన్ రోడ్‌లో AMR పెట్రోల్ బంకు నందు డే & నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 11,000/-.సంప్ర:8985264143, 9494797343. [NA-5214]
- KTMబైక్ షోరూం నందు పని చేయుటకు లేడీస్ & జెంట్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కం సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర. వేదాయపాళెం - నెల్లూరు. 70135 69269. [NA-1444]
- రాయల్ ఎన్ఫీల్డ్ అధీకృత డీలర్, రిషి మోటార్స్‌లో పనిచేయుటకు గూడూరు,నాయుడుపేట,సూళ్ళూరుపేట, కావలి, నెల్లూరులో ఉత్సాహవంతులైన M/F కావలెను.Qlf.డిగ్రీ/డిప్లొమా.95027 54466. [NA-11349]
- లే అవుట్ డెవలప్‌మెంట్ ల్యాండ్ కావలెను. 22/32/62/120/150 వేలు అంకణం రేటుతో ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు కలవు. వివరములకు సంప్రదించండి : 83098 85522. [NA-5054]
- సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, సూపర్‌వైజర్స్, బాయ్స్ హెల్పర్, ఇంటిలో వంట పని చేయుటకు లేడీస్ కావలెను. వివరములకు సంప్రదించండి: 94454 54786, 94922 21910. [NA-21454]
- శారీస్, కిడ్స్ రెడిమెడ్ నందు పని చేయుటకు సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, బాయ్స్ హెల్పర్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 70135 56805, 94456 56786. [NA-21453]
- అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, సూపర్‌వైజర్స్, వాచ్‌మెన్ రెడిమెడ్ షాపు నందు పని చేయుటకు కావలెను. సంప్రదించండి: 80565 70249, 95788 91510. [NA-21452]
- ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 7729991156, 9848005286 [Y-1052631]
- ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డులు కావలెను. ✆ 70935 72711, 99594 54050 [B-786707]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 8500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1203191]
- నెల్లూరు టౌన్‌లో ఇన్నోవా కార్ నడుపుటకు అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 7075332799 [HA-829]
- లోటస్ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవం కల్గిన స్టాఫ్, M.Sc నర్సింగ్, B.Sc నర్సింగ్, GNM, ANM, Pharmacy with PCI Certificate, Receptionistస్టాఫ్‌కావలెను.English&Computer Knowledge. 94947 99553, 91212 82909. [N-792468]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.













వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్



పింఛన్ల పండగ

సంక్రాంతికి ముందే పింఛన్ల పండగ వచ్చింది. కొత్త సంవత్సరం ఆరంభంతోనే వైఎస్సార్ పింఛన్ కానుక పెంచడంతో పాటు కొత్త పింఛన్లు అందిస్తుండడంతో అభాగ్యుల కళ్లల్లో ఆనందం తొణికిసలాడుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే పింఛన్ లబ్ధిదారులకు ఇచ్చిన హామీ మేరకు అవ్వా, తాతలకు ఇప్పటి వరకు రూ.2,500 వైఎస్సార్ పింఛన్ కానుక నగదు పెంచి పంపిణీ చేయనున్నారు.

- పెరిగిన వైఎస్సార్ పింఛన్ కానుక
- కొత్తగా 12,332 మందికి పింఛన్లు
- జిల్లాలో 3,17,204 మంది లబ్ధిదారులు
- రూ.87.70 కోట్ల నగదు పంపిణీ
- 7వ తేదీ వరకు పింఛన్ వారోత్సవాలు

నెల్లూరు (పొగతోట): జిల్లాలో ప్రతి నెలా పండగలా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. వైఎస్సార్ పింఛన్ కానుక పెంపుతో అవ్వా, తాతల మోముల్లో నవ వసంతం వెల్లివిరుస్తోంది. నూతన సంవత్సరం జనవరి 1వ తేదీ నుంచి అవ్వాతాతలతో పాటు వితంతువులకు పింఛన్ నగదు రూ.2,750 అందజేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 3,17,204 మంది పింఛన్ లబ్ధిదారులకు రూ.87.70 కోట్ల నగదును పంపిణీ చేయనున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుదీర్ఘ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసేలా చర్యలు చేపట్టారు. ప్రతి ఏటా రూ.250 పెంచుకుంటూ పోతానని హామీ మేరకు 2019 జూలై నుంచి పింఛన్ లబ్ధిదారులకు రూ.2,250 పంపిణీ చేస్తున్నారు. పింఛన్ల పంపిణీకి సంబంధించి జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలు చేపట్టింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంచిన విషయాన్ని తెలియజేస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖలను పింఛన్లతో పాటు లబ్ధిదారులకు అందజేయనున్నారు. పింఛన్ల పంపిణీకి సంబంధించి పంచాయితీ కార్యదర్శులు, వార్డుల్లో కార్పొరేషన్, మునిసిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ పండగలా జరుగుతోంది. 1వ తేదీ సెలవు, పండగ వచ్చినా, వర్షాలు, తుపాను వచ్చినా పింఛన్ల నగదు పంపిణీ మాత్రం నిర్దిష్ట వ్యవధిలో పంపిణీ చేస్తున్నారు. తెల్లవారుజాము నుంచే వలంటీర్లు అవ్వా, తాతల ఇంటి తలుపులు తట్టి కానుక నగదు అందజేస్తున్నారు.

కొత్తగా 12,332 పింఛన్లు

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. 2023 నూతన సంవత్సరంలో 12,332 కొత్త పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. లబ్ధిదారులకు పింఛన్ కార్డులను అందజేశారు. నూతన సంవత్సరం జనవరి 1వ తేదీన కొత్త లబ్ధిదారులకు వైఎస్సార్ పింఛన్ కానుక నగదును పంపిణీ చేయనున్నారు. ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి డీఆర్‌డీఏ అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

ఇంటి నుంచి పింఛన్ల దరఖాస్తులు

టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేస్తేనే అర్హులకు పింఛన్లు మంజూరయ్యేవి. జన్మభూమి కమిటీల సిఫార్సు లెటర్ లేకుండా అర్హులకు పింఛన్లు మంజూరు చేసే అధికారం జిల్లా అధికారులకు లేదు. వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులు ఇంటి వద్ద నుంచే పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. సచివాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకుంటే అర్హులైన వారిని ఎంపిక చేస్తున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒక పర్యాయం నూతన పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేస్తోంది. జూలై నుంచి నవంబర్ వరకు సచివాలయాల ద్వారా కొత్త పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎంపీడీఓలు పరిశీలించి మంజూరుకు ప్రతిపాదిస్తున్నారు.

జనవరి 1 నుంచి పెరిగిన నగదు



వైఎస్సార్ పింఛన్ కానుక నగదు రూ.2,500 నుంచి రూ.2,750కి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పెరిగిన పింఛన్ నగదును 2023 జనవరి 1వ తేదీ నుంచి పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం. నూతన పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎంపీడీఓలు పరిశీలించి అర్హులను ఎంపిక చేయనున్నారు. కొత్త పింఛన్లకు అర్హులైన లబ్ధిదారులకు జనవరి 1 నుంచి కానుక నగదు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం. 1 నుంచి 7వ తేదీ వరకు పింఛన్ వారోత్సవాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాం

– సాంబశివారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ

సంతోషంగా ఉంది



వైఎస్సార్ పింఛన్ కానుక నగదు ప్రతి నెలా అందుతుంది. ఇంటికి తీసుకువచ్చి డబ్బులు ఇస్తున్నారు. ఇబ్బందులు పడకుండా నగదు అందజేస్తునందుకు సంతోషంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగుల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు బాగున్నాయి.

– ఎస్. నరసమ్మ, నెల్లూరు

ఇంటికే వచ్చి పింఛన్ కానుక



గతంలో పింఛన్ కోసం క్యూలైన్‌ల్లో నిలబడే వాళ్లం. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. వలంటీర్లు ఇంటికి వచ్చి నగదు ఇస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇబ్బందులు లేకుండా ప్రతి నెలా నగదు తీసుకుంటున్నాం.

– వెంకటరమణమ్మ, నెల్లూరు

ఇచ్చిన హామీలు అమలు



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పింఛన్ లబ్ధిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ పోతున్నారు. సీఎం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందుతున్నాయి. సంతోషంగా ఉంది.

– ఎస్‌కే ఎస్దానిబేగం, మనుసూర్‌నగర్

సంతోషంగా ఉంది



ప్రతి సంవత్సరం పింఛన్ కానుక పెంచుకుంటూ ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. సంతోషంగా ఉంది. వలంటీర్లు ప్రతి నెలా క్రమం తప్పకుండా ఇంటికి వచ్చి కానుక నగదు చేతికి అందజేస్తున్నారు. ఇంటికి వచ్చి నగదు అందజేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– టి.వెంకటేశ్వర్లు.. రాజువారివీధి, నెల్లూరు

కానుక పెంచడం ఆనందం



వైఎస్సార్ పింఛన్ కానుక నగదు పెంచినందుకు ఆనందంగా ఉంది. ప్రతి నెలా క్రమం తప్పకుండా నగదు అందజేస్తున్నారు. వృద్ధాప్యంలో తిరగలేక ఇబ్బందులు పడుతున్నాను. వలంటీర్లు ఇంటికి వచ్చి కానుక నగదు అందజేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి ధన్యవాదాలు.

– వై.శేషయ్య, ద్వారకానగర్, నెల్లూరు

వేగవంతంగా భూముల రీసర్వే

- కలెక్టర్ చక్రధర్‌బాబు



మాట్లాడుతున్న కలెక్టర్, జేసీ తదితరులు

నెల్లూరు (అర్బన్): వైఎస్సార్ జగనన్న భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా జిల్లాలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. భూ రీసర్వే ప్రక్రియతో పాటు పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. సుమారు వందేళ్ల తర్వాత జరుగుతున్న భూముల రీసర్వేలో ఎలాంటి లోపాలు లేకుండా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో గ్రామస్థాయి అధికారులను భాగస్వాములు చేయాలన్నారు. రెవెన్యూ– సర్వే శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. లక్ష్యం మేరకు రీ సర్వే పూర్తి చేసి అర్హులైన రైతులకు భూ హక్కు పత్రాలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు మంజూరైన వివిధ ప్రాజెక్ట్‌లకు భూములను సేకరించడంలో, అడ్వాన్స్ పొజిషన్ ఇవ్వడంలో ఆలస్యమవుతోందన్నారు. ఇక మీదట అలా జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జేసీ కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, డీఆర్వో వెంకటనారాయణమ్మ, సర్వే, ల్యాండ్స్ రికార్డ్స్ సహాయ సంచాలకులు హనుమాన్ ప్రసాద్, కలెక్టరేట్ భూసేకరణ అధికారులు పాల్గొన్నారు.






















నాణ్యత ప్రమాణాలు పాటించండి

నెల్లూరు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని కమిషనర్ హరిత పేర్కొన్నారు. వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీలో అధికారులతో కలిసి శనివారం పర్యటించిన ఆమె మాట్లాడారు. లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. లేఅవుట్లలో విద్యుత్, వీధిదీపాలు, మంచినీరు, డ్రెయిన్లు, తదితర వసతులను కల్పించాలని చెప్పారు. అధికారులు, సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న హరిత

నిత్యావసర సరుకుల వితరణ



నెల్లూరు(అర్బన్): నగరంలోని నజీర్ తోటలో నివాసం ఉంటున్న నిరుపేద వృద్ధ దంపతులకు బియ్యం బస్తాతో పాటు నిత్యావసర సరుకులను అమ్మా యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. కార్యక్రమానికి సహకరించిన మునుస్వామి, అజయ్‌కు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్‌బాబు కృతజ్ఞతలను తెలియజేశారు. సభ్యులు ధనుష్, శశికిరణ్, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత తలెత్తకుండా చూడాలి


మాట్లాడుతున్న గోపాల్

నెల్లూరు(వేదాయపాళెం): జిల్లాలో యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని రైతు సంఘ జిల్లా కార్యదర్శి గోపాల్ కోరారు. బాలాజీనగర్‌లోని రామచంద్రారెడ్డి భవన్‌లో విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. రైతు సమస్యలపై కలెక్టరేట్ ఎదుట సోమవారం చేపట్టనున్న ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

విశేషాలంకారాల్లో రంగడు, వేణుగోపాలుడు





నెల్లూరు(బృందావనం): పగల్‌పత్తు ఉత్సవాలను పురస్కరించుకొని నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో స్వామివారు కాళీయ మర్దనాలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు తరలివచ్చారు.

- మూలాపేటలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామివారు యోగ నరసింహస్వామి అలంకారంలో దర్శనమిచ్చారు.

ప్రజానాట్య మండలి కార్యవర్గ ఎన్నిక



నెల్లూరు(వేదాయపాళెం): ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వేణు, శీనయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రజానాట్య మండలి జిల్లా 12వ మహాసభలను సుందరయ్య కాలనీలో శనివారం నిర్వహించారు. తొలుత ప్రజానాట్య మండలి జెండాను సీనియర్ నేత రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడారు. అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు, పింఛన్‌ను మంజూరు చేయాలని కోరారు. అనంతరం 17 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, టీవీ ఆర్టిస్ట్ మురళి, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకమరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థానానికి చేరుకోవాలి


ట్యాబ్‌లను అందజేస్తున్న గిరిధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. సౌత్‌మోపూరు జెడ్పీ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను శనివారం పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. నాడు – నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో వసతులను కల్పించారని పేర్కొన్నారు.

కేన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం



నెల్లూరు రూరల్: లివర్ కేన్సర్‌తో బాధపడుతూ కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్న 30వ డివిజన్లోని చాణుక్యపురికి చెందిన హబీబ్‌కు రూ.పది వేల ఆర్థిక సాయాన్ని మస్కట్ టీమ్ సహకారంతో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు రసూల్, పీఎంపీ గౌరవాధ్యక్షుడు జయప్రకాష్, అధ్యక్షుడు వేణుగోపాల్, నూర్జహాన్, సుబ్బారావు, రాఘవేంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



పొదలకూరు: ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌తోపాటు సీఎల్ బుక్, వాల్ క్యాలెండర్, పౌచ్‌లను స్థానిక ఎమ్మార్సీ భవన్ వద్ద ఎంఈఓ సుధీర్‌బాబు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడికి ఏపీటీఎఫ్ అందించిన మెటీరియల్ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఏఎంఓగా బదిలీపై వెళుతున్న ఎంఈఓను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

సాయిదర్బార్ అద్దాల మందిరంలో పూజలు నేడు

నెల్లూరు(బృందావనం): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్ శివారు పద్మావతినగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో విశేష కార్యక్రమాలను ఆదివారం నిర్వహించనున్నామని మందిర మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయినాథుడ్ని బెలూన్లతో ప్రత్యేకంగా అలంకరించనున్నామని చెప్పారు. భక్తులు తరలిరావాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ముదివర్తిపాళెం విద్యార్థులు

ఇందుకూరుపేట: త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు మండలంలోని ముదివర్తిపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎ.సదానందరావు తెలిపారు. జూనియర్స్ విభాగంలో 8వ తరగతికి చెందిన సీహెచ్ దీక్షిత, వై.వెంకటస్రవంతి, 7వ తరగతికి చెందిన వై.హర్షవర్ధన్, సీనియర్ విభాగంలో 9వ తరగతికి చెందిన ఎన్.భవాని, స్టాండ్‌బైగా ఎం.అక్షయ ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతోపాటు పీడీ హరయ్యను ఈ సందర్భంగా శనివారం ఆ పాఠశాలలో హెచ్‌ఎం అభినందించారు.

నిరసన ప్రదర్శన రేపు


మాట్లాడుతున్న రషీద్

నెల్లూరు(వేదాయపాళెం): మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న ఉపకార వేతనాలను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నగరంలో నిరసన ప్రదర్శనను సోమవారం నిర్వహించనున్నామని ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్ పేర్కొన్నారు. బాలాజీనగర్‌లోని రామచంద్రారెడ్డి భవన్‌లో విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించనున్న ర్యాలీకి తరలిరావాలని కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హర్ష, శ్రీనివాసులు, ఆవాజ్ నగర కార్యదర్శి రియాజ్, సమీవుల్లా, డీవైఎఫ్‌ఐ నేత జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం



పొదలకూరు: మండలంలోని మొగళ్లూరు గ్రామంలో శనివారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు ముందుగా భక్తిశ్రద్ధలతో మెట్లపూజ నిర్వహించి గ్రామోత్సవం ఏర్పాటు చేశారు. అయ్యప్పస్వామి నామస్మరణతో గ్రామం మార్మోగింది.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): డీసీసీబీ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. డీసీసీబీ సీఈఓ శంకర్‌బాబు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కుమార్‌పాల్, నేతలు బాబు, మధుసూదన్‌రావు, సుష్మారెడ్డి, శివ, గౌస్‌బాషా, శ్రీహరిబాబు, వరలక్ష్మి, సాధన, సుధాకర్, రమేష్‌బాబు, శ్రీధర్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వేదాయపాళెం): దేవాంగ సంక్షేమ సంఘ క్యాలెండర్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు సతీష్‌కుమార్, దేవాంగ సంక్షేమ సంఘ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వెంకటసురేష్, ప్రధాన కార్యదర్శి శంకరయ్య, కోశాధికారి మాధవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్‌కుమార్, మురళీకృష్ణ, శ్రీనివాసులు, మోహన్‌రావు, సురేష్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

• అగ్నికుల క్షత్రియ సంఘ క్యాలెండర్లను కామాటివీధిలోని కృష్ణ మందిరంలో ఆవిష్కరించారు. అగ్నికుల క్షత్రియ సంఘ జిల్లా అధ్యక్షుడు రాము, ఉపాధ్యక్షుడు పెంచలనరసింహం, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, చంద్రశేఖర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు


అనిల్‌కుమార్‌యాదవ్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్‌యాదవ్ తెలియజేశారు. భగవంతుడి దయతో ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని కాంక్షించారు.

నెల్లూరు సిటీ: నూతన సంవత్సర శుభాకాంక్షలను మేయర్ స్రవంతి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సుఖంగా ఉండాలని కాంక్షించారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నెల్లూరు రూరల్: నగరంలోని 27వ డివిజన్లో గల చంద్రమౌళీనగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శనివారం చేపట్టారు. కార్పొరేటర్ మురహరి, రాజరాజేశ్వరి ఆలయ చైర్మన్ విజయ్‌కుమార్, నేతలు పురుషోత్తమ్‌యాదవ్, సుధాకర్‌రెడ్డి, సతీష్, చలపతి, కుమార్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాల అనుమతులపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న లలితారామ్

నెల్లూరు(బారకాసు): భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్పొరేషన్ అధికారులు తగు చర్యలు చేపట్టాలని ది కన్సల్టింగ్ సివిల్ ఇంజినీర్స్, ఆర్కిటెక్ట్స్ అండ్ ఎల్బీఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లలితారామ్ కోరారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీలను ఆవిష్కరించారు. అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరావు, రాంబాబు, మదన్‌మోహన్, విజయ్‌ప్రసాద్, గిరీష్, శ్రీనివాసులు, నరేంద్ర., మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

నరేష్‌పై కఠిన చర్యలు చేపట్టాలి


డీఆర్వోకు వినతిపత్రమిస్తున్న బీజేపీ నేతలు

నెల్లూరు(అర్బన్): హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని బీజేపీ నేతలు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్లో డీఆర్వో వెంకటనారాయణమ్మకు వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. పార్టీ నేత మిడతల రమేష్, రంగనాథ భక్తమండలి కన్వీనర్ రామ్మోహన్‌రావు, రత్నం భవానీ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బారకాసు): అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై కేసును నమోదు చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్‌సింగ్ కోరారు. ఈ మేరకు సంతపేట పోలీస్‌స్టేషన్లో ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సాయికుమార్, సుభాష్, మహేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్టీ కేంద్రంలో తనిఖీ

నెల్లూరు(అర్బన్): నగరంలోని ఆండాళ్ భాస్కర్ హాస్పిటల్, వూంబ్ ఐవీఎఫ్ సెంటర్, పొగతోటలోని ఏఆర్టీ క్లినిక్‌లను డీఎంహెచ్‌ఓ పెంచలయ్య ఆధ్వర్యంలో శనివారం తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలను పాటించారాననే అంశాన్ని వారు నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డెమో అధికారి శ్రీనివాసరావు, హెచ్ఈ సునీత, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంబరాలు

నెల్లూరు(బృందావనం): నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అయ్యప్పగుడి సమీపంలోని ఉడ్ కాంప్లెక్స్‌లో భవన నిర్మాణ కార్మికులు, కార్పెంటర్లు కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు శ్రీనివాసులు, పటేల్, చిన్నా, బాషా, శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఫ్యామిలీ
నెల్లూరు
ఆదివారం ॥ 1-1-2023

2023 - ఆకాంక్షలు



ప్రతి కుటుంబం వర్ధిల్లు గాక!

కాలం చల్లటి నీడనిచ్చే చెట్టు కావాలి. వడగాడ్పు నుంచి, ఊపి కొట్టే వాన నుంచి, గడ్డ కట్టే చలి నుంచి అది మనుషులను కాయాలి. పంటలు సమృద్ధిగా పండాలి. తియ్యటి మామిడిపండ్లు బండ్ల కొద్దీ మండీలకు చేరాలి. పూలు సలీసుగా దొరకాలి. కొలనుల్లో చేపల వీపులను తామరతూడులు తడమాలి. నదులు ఒండ్రుమట్టిని ఒడ్డుకు తోస్తూ ప్రవహించాలి. సముద్రాలు శాంత వచనాలు పలకాలి. మహమ్మారులు తోకలు ముడవాలి. ఒకటీ అరా మాత్రలతో తగ్గిపోయే రోగాలే చలామణిలో ఉండాలి. నాలుగు గోడలు లేపినవాడు పైకప్పు వేసుకోగలగాలి. గూడే లేని వాడు ఇంత జాగా సంపాదించుకోవాలి. ఉద్యోగాలు ఇబ్బడి ముబ్బడిగా చేతికందాలి. కాయకష్టం చేసేవాడు బువ్వకు లోటెరగక ఉండాలి. పాలకులు పెద్ద మనసు చేసుకోవాలి. కట్నాలు, లాంఛనాల జంజాటాలు లేక అప్పుల బెంగ ఎరగని పెళ్ళిళ్లు జరగాలి. ఆడపిల్లలు సగౌరవంగా, సురక్షితంగా ఉండాలి. స్త్రీల గెలుపు గాథలు వినిపించాలి. యువతీ యువకుల సబబైన ఇష్టాలు చెల్లుబాటు కావాలి. రహదారులు క్షేమమార్గాలుగా విలసిల్లాలి. సమాజం శాంతితో నిండాలి. అశాంతి కొరకు ప్రయత్నించే ప్రతి చర్యా చతికిలపడాలి. హేతువుకు చోటు దక్కాలి.

ప్రతి ఇల్లు పాలు తేనెల సమృద్ధితో నిండాలి. తాతయ్య, నానమ్మలు కులాసాగా ఉండాలి. అమ్మ చెప్పినట్టు అందరూ వినాలి. నాన్న జేబు ఎప్పుడూ నిండుగా ఉండాలి. పిల్లలు సదా పకపకలాడాలి. చదువులెన్నో బుద్ధిగా చదవాలి. బంధువులందరూ బలగంగా ఉండాలి. స్నేహితులందరూ శక్తిగా మారాలి. కొత్త సంవత్సరం అందరికీ శుభాలు తేవాలి. ప్రతి కుటుంబం వర్ధిల్లాలి.

మంచిని తలుద్దాం. విశ్వం వింటుంది.
గట్టిగా అనుకుందాం. తప్పక నెరవేరుతుంది.
హ్యాపీ న్యూ ఇయర్.





* ఎంపిక

న్యూఇయర్ గిఫ్ట్



న్యూ ఇయర్ సందర్భంగా ఆత్మీయులకు కానుకలు ఇచ్చి ఆనందాన్ని పంచుకోవాలనుకుంటారు. అందుకు ఖరీదైన కానుకలనే ఎంచుకోనక్కర్లేదు. మీరిచ్చే బహుమతి ఆశ్చర్యాన్ని కలిగించనక్కర్లేదు. సానుకూలమైన ఆలోచనలు కలిగించేవిగా ఉంటే చాలు. కొన్ని నెలల తర్వాత చెత్త బుట్టలో పడేసే వాటిని ఇచ్చే బదులు తక్కువ ఖర్చుతో పర్యావరణ స్నేహపూర్వక కానుకలను ఇస్తే అన్ని చోట్లా ఆనందం రెట్టింపు అవుతుంది.





పెయింట్ వేసిన కుండీలు

ఇండోర్ లేదా అవుట్ డోర్‌లలో అందమైన పెయింట్ చేసిన మొక్కల కుండీలను కూడా అలంకరణకు వాడుతుంటారు. స్వయంగా పెయింట్ చేసిన కుండీలను కూడా కానుకకు ఎంపిక చేసుకోవచ్చు.

క్లే బాటిల్.. ఉడెన్ స్పూన్

పర్యావరణ హితమైన వాటిలో నిత్యం ఉపయోగపడేవి ఎన్నో అందుబాటులోకి వచ్చాయి. వాటిలో స్టోరేజీ బాస్కెట్, క్లే బాటిల్స్, ఉడెన్ స్పూన్స్, టెర్రకోట షోకేస్ లేదా కిచెన్ ఐటమ్స్, జూట్ బ్యాగ్స్.. ఇతర యాక్సెసరీస్ ఎంపిక చేసుకోవచ్చు.



పచ్చని కానుక

మొక్కలను ప్రేమించనివారుండరు. అవి ఇండోర్ లేదా అవుట్ డోర్ కావచ్చు. గృహాలంకరణలోనూ మొక్కలకు కొంత ప్లేస్‌ను కేటాయిస్తుంటారు. ఇలాంటి అభిరుచి గలవారికి చిన్న చిన్న మొక్కలు ఉన్న కుండీలను కానుకగా ఇవ్వచ్చు. విత్తన ప్యాకెట్లను ఎంపిక చేసి ఇవ్వచ్చు. స్థానికంగా ఉన్న నర్సరీలో మొక్కల కొనుగోలుకు కొంత మొత్తం చెల్లించి, ఆ రసీదును కానుకగా ఇవ్వచ్చు. ఆ రసీదుతో వారే తమకు కావల్సిన మొక్కలను ఎంచుకుంటారు.



రీ సైకింగ్..

ఫాస్ట్ ఫ్యాషన్‌లో కొట్టుకుపోతున్న ఈ రోజుల్లో మనవైన సంప్రదాయ హస్తకళలతో రూపుదిద్దుకున్న అలంకార వస్తువులను కానుకగా ఇవ్వచ్చు. వాటిలో ఫ్యాబ్రిక్, థ్రెడ్, ఉడెన్, టెర్రకోట జ్యువెలరీ, ఎంబ్రాయిడరీ చేసిన స్కార్ఫ్స్.. వంటివి ఎంచుకోవచ్చు. **ఇలాంటి ప్రత్యేకమైన కానుకలు సందర్భానికి తగిన విధంగా ఇస్తే ఆత్మీయులను మరింత చేరువ చేస్తాయి.**

బ్యూటిప్స్

బాదం గింజల్లో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మానికి పోషణను అందిస్తుంది. అలాగే నిర్జీవంగా మారిన చర్మకణాలకు జీవం పోస్తుంది. పాలు చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తాయి.



ఐదు నుంచి ఆరు బాదం గింజలను తీసుకొని వాటిని నానబెట్టాలి. బాగా నానిన తర్వాత వాటి తొక్క తీసి గింజలను పేస్ట్‌లా తయారు చేయాలి. ఆపై కొద్దిగా పాలు కలిపి ముఖానికి, మెడకు రాసి పావుగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాల్సి ఉంటుంది.

ఈ ఫేస్ ప్యాక్ చర్మానికి ఇన్‌స్టంట్ బ్రైట్ నెస్ అందించడం మాత్రమే కాకుండా చర్మాన్ని అందంగా, మృదువుగానూ మారుస్తుంది. కాబట్టి దీనిని రెగ్యులర్ ఫేస్ ప్యాక్స్ మాదిరిగానూ ఉపయోగించవచ్చు.

ముగ్గు ముచ్చట



21 చుక్కలు : 21 వరసలు



మద్దల పద్మావతి
పెందోటవారి వీధి, తెనాలి



సరస్వతి
తాండూరు

18 చుక్కలు : 18 వరసలు



ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్,
నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

* అడ్రస్‌లో మీ ఊరి పేరుతోపాటు మీ కాలనీ పేరు కూడా రాయండి.

సంవత్సర ఫలాలు

2023. ఈ సంవత్సరం అంకెలు మొత్తం కూడితే 2+0+2+3=7, వస్తుంది. 7 అంకె కేతుగ్రహానికి సంకేతం. దీని ప్రభావం వలన వైద్యం, ఆరోగ్యం, ఆధ్యాత్మికత, పురాతన గ్రంథాలు, మరుగున పడిన తాంత్రిక విద్యలు, ఆయుర్వేదం, జ్యోతిషం వంటి విద్యలలో సృజనాత్మక మార్పులు, అభివృద్ధి జరుగుతాయి. వైద్య విద్య, వైద్య పరిశోధనలపై ప్రజలకు, ప్రభుత్వానికి ఎక్కువ ఆసక్తి కలుగుతుంది. ఫైనాన్స్, మేనేజ్‌మెంట్ రంగంపై విద్యార్థులలో ఆసక్తి ఎక్కువ అవుతుంది. స్టాక్ మార్కెట్‌పై కూడా ఆసక్తి పెరుగుతుంది. స్టాక్ మార్కెట్ ఫిబ్రవరి వరకు అస్తవ్యస్తంగా ఉంటుంది. ఫిబ్రవరి 2023 తరువాత లాభదాయకంగా ఉంటుంది.

ఈ 2023 సంవత్సరం మొత్తం అంకెలు కలపగా 7 వస్తుంది. కాబట్టి ఈ సంవత్సరం మొత్తం కేతు ప్రభావం కూడా ఎక్కువగా ఉంటుంది. అదే విధంగా జ్యోతిషపరంగా చూసినా 2023 సంవత్సరం ఆదివారం, అశ్విని నక్షత్రం (01-01-2023)తో ప్రారంభం అయ్యి, ఆదివారం, మఖ నక్షత్రం (31-12-2023)తో ముగుస్తుంది. ఈ విధంగా ఈ సంవత్సరం కేతు నక్షత్రం (అశ్విని)తో మొదయ్యి, కేతు నక్షత్రం (మఖ)తో ముగుస్తుంది. అందువలన కేతు గ్రహ ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

ఈ 2023 శోభకృత్ నామ సంవత్సరంలో ఆధ్యాత్మికత పెరుగుతుంది. కష్టాల నుండి విముక్తి కలిగి ఆత్మజ్ఞానం, తాత్విక జ్ఞానం, ఆత్మాభిమానం కలిగి మంచి పాజిటివ్ ఆలోచనలు కలిగి ప్రజలు అభివృద్ధి పథం వైపు అడుగులు వేస్తారు.



1, 10, 19, 28 తేదీలలో జన్మించినవారికి 2023 సంవత్సరంలో సూర్య, చంద్ర, కేతు గురు గ్రహాల ప్రభావం ఉంటుంది. గురు ప్రభావం వలన ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. పరిశోధన, మైనింగ్ రాజకీయ రంగాలలో ఉన్న వారికి నూతన అవకాశాలు. బాధ్యతలు పెరుగుతాయి. దీనితోపాటు ఆర్థికవృద్ధి, అదృష్టం కలిసి వస్తాయి. కొత్త పథకాలు, వ్యాపారాల ద్వారా లాభాలు గడిస్తారు. విదేశాలలో విద్య, ఉద్యోగం కోసం ప్రయత్నించే వారికి ఇది మంచి సమయం. సంఘంలో గౌరవం పెరుగుతుంది. అవివాహితులకు వివాహ యోగం. వైవాహిక జీవితంలో ఉన్నవారికి స్పర్థలు, అపోహలు తొలగి మంచి వైవాహిక జీవితం గడుపుతారు. భార్య/భర్త ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. నైతికత, విలువలు పాటించాలి. లేకపోతే సన్నిహితులు మిత్రులు దూరం అయ్యే అవకాశం ఉంది. అహంభావం విడిచిపెట్టి గొప్పవారి సాయం తీసుకుంటే లాభదాయకంగా ఉంటుంది. గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరంలో సామాజికంగా పేరు ప్రఖ్యాతులు వస్తాయి. కోర్టు కేసుల్లో అనుకూలమైన తీర్పులు వస్తాయి.

ఆరోగ్యం మెరుగుపడుతుంది. మంచి ఆలోచనలు కలిగి మీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగప్రాప్తి, విద్యలో పూర్తి చేయని కోర్సులు ఉంటే అవి పూర్తి చేస్తారు. డిగ్రీ చేతికి వస్తుంది.

పరిశోధనా రంగం వైద్య రంగం జ్యోతిషం తాంత్రిక విద్యలు మొదలైన రంగాలలో ఉన్నవారికి 2023 సంవత్సరం చాలా మంచి సంవత్సరం. అధిక ఒత్తిడి తీసుకోకుండా శాంతంగా ఉంటూ అహంభావాన్ని విడిచి పెట్టి ప్రయత్నిస్తే ఈ సంవత్సరం మీ జీవితంలో నూతన అధ్యాయానికి నాంది అని చెప్పవచ్చు. దుర్గా సప్తసతి పారాయణ వలన మంచి ఫలితాలు పొందుతారు.

2, 11, 20, 29 తేదీలలో పుట్టినవారికి న్యూమరాలజీ ప్రకారం 2,7 చంద్రునికి సంబంధించిన అంకెలు. ఈ సంవత్సరంలో వీరికి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అవివాహితులకు వివాహయోగం. సృజనాత్మకత పెరుగుతుంది. రచయితలకు,నటులకు, కళాకారులకు ఇది మంచి సమయం. నటులకు, కళాకారుకి మంచి అవకాశాలు దొరికి, చిత్ర రంగంలో మంచి పేరు వచ్చే అవకాశం ఉంది. విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు ఉన్నాయి. ఈ సంవత్సరంలో సమాచార రంగం బాగుంటుంది. ఈ సంవత్సరం 23 సంఖ్య (2+3) కాబట్టి 5 బుధుడి సంఖ్య. దీనివలన స్టాక్ మార్కెట్‌లో అభివృద్ధి ఉంటుంది. సంవత్సర సంఖ్యలోని 3 గురుడుకి సంబంధించి సంఖ్య కావటం వలన పుట్టిన తేదీ (2,11,20,29) చంద్రుడికి సంబంధించినది కావటం వలన చంద్ర గురువుల కలయిక వలన రాజయోగం కలుగుతుంది. స్నేహితులు, బంధువులతో సత్సంబంధాలు ఏర్పడతాయి. పాత మిత్రులను కలుస్తారు. కార్యాలయంలో గుర్తింపు వస్తుంది. గమ్యాలను చేరుకోగలుగుతారు. చాలా కాలంగా విదేశాలలో ఉన్నవారు స్వదేశం వస్తారు. అప్పు కోసం ప్రయత్నించేవారికి అప్పు దొరుకుతుంది. ఆకర్షణ శక్తి పెరిగి స్నేహితులు ఎక్కువ అవుతారు. గృహోపకరణ, విలాస వస్తువులు కొంటారు. నగదు కోసం ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందువలన జాగ్రత్తగా ఖర్చు చెయ్యాలి. హీలింగ్ చేసేవారికి, వక్తలకు ఇది మంచి సమయం. విష్ణు సహస్ర నామం పారాయణం, శ్రవణం చేయటం, రుద్రాభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణ వలన మంచి ఫలితాలు వస్తాయి. మీ ఆదాయంలో 2 నుంచి 10 శాతం వికలాంగులకు దానం చేయటం వలన మీ వృత్తిలో ఆదాయ వృద్ధి కలుగుతుంది.

3, 12, 21, 30 తేదీలలో జన్మించినవారికి గురు గ్రహ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వీరు నిరంతరం శక్తి సంపన్నులుగా, ఆశావాదులుగా ఉండి తమ ప్రతిభ ద్వారా ఇతరుల కంటే ఎక్కువగా రాణిస్తారు. వీరిపై బుధ, గురు, కేతు ప్రభావం ఉంటుంది. ఈ సంవత్సరంలో ఏ వయసు వారైనా కొత్త పరిజ్ఞానాన్ని పొందుతారు. వృత్తివిద్యలు, నూతన సాంకేతిక విద్యలు నేర్చుకుంటారు. విద్యార్థులకు మంచి సమయం. విదేశీ విద్య కోరిక నెరవేరుతుంది. వీరికి ఈ సంవత్సరం నూతన ఉత్సాహంతో నిర్మాణాత్మకంగా ఉంటుంది. మధ్యలో చదువు ఆపినవారు కొత్త కోర్సులు చేయాలనే కోరిక కలిగి ముందుకు వెళతారు. ఈ సంవత్సరంలో గౌరవ పట్టాలు పొందుతారు. వ్యవసాయదారులకు ఆదాయం పెరుగుతుంది. వేరుసెనగలు, కందులు, పసుపు పండించేవారికి లాభదాయకం. కొత్తకొత్త వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తారు. సంతానం లేనివారికి సంతానం కలుగుతుంది. సంతానం ఉన్నవారి పిల్లలు ఉద్యోగం వచ్చి సెటిల్ అవుతారు. భార్యాభర్తల మధ్య అన్యోన్యత పెరుగుతుంది. షేర్‌మార్కెట్‌లో లాభాలు వస్తాయి. తండ్రికి మంచి సమయం. విదేశీ పర్యటన, పుణ్యక్షేత్రాల దర్శనం జరుగుతాయి. ఈ సంవత్సరంలో తీసుకొనే నిర్ణయాల వలన వచ్చే సంవత్సరంలో లాభాలు వస్తాయి. నైతికంగా ఉండాల్సిన అవసరం ఉంది. మే నుండి పిల్లల విషయంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.

దక్షిణామూర్తిని కొలవటం వలన మంచి ఫలితాలు వస్తాయి. ఆదాయంలో 2 నుంచి 10 శాతం పేద విద్యార్థులకు గురువులకు, ఇంటి పురోహితులకు దానం చేయటం వలన మంచి ఫలితాలు వస్తాయి.

4, 13, 22, 31 తేదీలలో జన్మించినవారిపై రాహు గ్రహ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. రాహు గ్రహం మీద చాలా మందికి వ్యతిరేకత, అపోహలు ఉంటాయి. కానీ రాహు సంఖ్య 4 చాలా మంచి సంఖ్య. వీరు నిర్మాణాత్మక వైఖరి, వాస్తవిక పంథా, స్థిరత్వం, నైపుణ్యం, ప్రశాంతత శాస్త్రీయమైన బాధ్యతాయుతమైన ఆలోచన, కష్టించే గుణం నిజాయితీ, విశ్వాస పాత్రత, పట్టుదల కలిగి ఉంటారు.

బుధ రాహుల కలయిక వీరిని గొప్ప నిపుణులుగా చేస్తుంది. రాహు అంటే కొత్త సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండటం. ఏ వయసులోవారైనా కొత్త టెక్నాలజీ నేర్చుకోవటం, ఆ రంగంలో ఉన్నవారు నూతన ఆవిష్కరణలు చేయటం, దాని వలన పేరు ప్రఖ్యాతులు, సంపద పొందటం జరుగుతుంది. కోర్టు కేసులలో విజయం లభిస్తుంది. వివాహం కానివారికి వివాహం జరుగుతుంది. వివాదాలలో ఉన్న వీరి స్థలం వీరికి లభిస్తుంది. కొత్త ఇల్లు కట్టుకుంటారు. పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై మంచి ఉద్యోగాలు సంపాదిస్తారు. రెండో పెళ్ళి కోసం ఎదురు చూసేవారికి ద్వితీయ వివాహం జరుగుతుంది. సంవత్సర సంఖ్యలో 3, జన్మ తేదీ రాహు సంఖ్య అవ్వటం వలన గురు ఛండాల యోగం పడుతుంది. కాబట్టి వీరు ఏ నిర్ణయమైనా తీసుకొనే ముందు ఆలోచించి విజ్ఞుల సలహాలు తీసుకొని చేస్తే మంచిది. గురు ఛండాల యోగం ఉన్నందున ప్రేమ వ్యవహారాలు, రిలేషన్ షిప్‌లో ఉండటం మంచిది కాదు. రాజకీయ నాయకులకు పదవులు లభిస్తాయి. ఎంతటి క్లిష్టమైన ఎన్నికలోనైనా గెలుస్తారు.

సర్పదోష నివారణ పూజ, దక్షిణామూర్తి పూజ సుబ్రహ్మణ్య స్వామి పూజ చేయటం వలన మంచి జరుగుతుంది. పేదలకు, అనాథలకు, వికలాంగులకు అన్నదానం చేయడం మంచి ఫలితాన్ని ఇస్తుంది.

5, 14, 23 తేదీలలో జన్మించినవారు బుధ గ్రహ ప్రభావం వల్ల వీరు బహుముఖ ప్రజ్ఞాశాలురుగా ఉంటారు. క్రియాశీలత, సేచ్ఛా ప్రియత్వం, వినోదం, ఉల్లాసం, మంచి, ఆలోచనలు, తెలివి తేటలు, కార్య దక్షత కలిగి ఉంటారు. 2023 సంవత్సరం లో వీరిపై కేతుప్రభావం ఉంటుంది. సంవత్సరం 23(5) కాబట్టి బుధ ప్రభావం ఉంటుంది. వీరి జన్మతేదీ, సంవత్సర సంఖ్య రెండూ 5 కావడం వల్ల బుధ ప్రభావతో వీరి తెలివి తేటలకు, కార్య నిర్వహణకు గుర్తింపు వస్తుంది. పబ్లిక్ రిలేషన్స్, సేల్స్, పర్యాటక రంగం టీవీ, సినిమా పత్రికా రంగాలలో ఉన్నవారైతే మంచి గుర్తింపు వస్తుంది. వ్యవసాయదారులకు కూరగాయలు చెరుకు, పెసలు, మినుములు పండించేవారికి లాభదాయకంగా ఉంటుంది. వీరు కొత్త భూములు, పొలాలు కొనే అవకాశం ఉంది. పెట్టుబడులకు ఇది మంచి సమయం. వ్యాపారస్తులకు లాభాలు వస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వ్యాపార లావాదేవీలలో డాక్యుమెంట్లపై సంతకం చేసేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. విద్యార్థులకు ఇది మంచి సంవత్సరం. పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగులు వేరే మంచి ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. నోటిని అదుపులో ఉంచుకోకపోతే అవమానాలు జరుగుతాయి. ఆరోగ్యానికి సంబంధించి పంటి, కంటి పరీక్షలు చేయించుకోవాలి.

గణపతి ఆరాధన, రుద్రాభిషేకం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. ఆదాయంలో రెండు నుంచి 10 శాతం దానం చేయటం మంచిది.

6, 15, 24 తేదీలలో జన్మించినవారు శుక్ర గ్రహ ప్రభావం వల్ల వీరికి కళాభిరుచి, సృజనాత్మకత, మానవ సేవ, విశ్వాస పాత్రత వంటి లక్షణాలు ఉంటాయి. త్యాగబుద్ధి, సేవాభావం కలిగి ఉంటారు. శుక్ర, బుధ సంబంధం వలన ఈ సంవత్సరం వైద్యం, జ్యోతిషం, తాంత్రిక సంబంధిత వృత్తుల వారికి చాలా మంచి కాలం. వైద్యులు నూతన వైద్యశాలలు ప్రారంభించే అవకాశం ఉంది. ఏ రంగంలో ఉన్నవారైనా ఆయా రంగాలలో పరిశోధనాత్మక వ్యాసాలు రాస్తారు. అవివాహితులకు వివాహ యోగం. ఈ సంవత్సరంలో వీరు ఎంతో ఆత్మతృప్తిని పొందుతారు. సంవత్సరమంతా చాలా రిలాక్స్‌డ్‌గా ఉంటారు. వివాహాది శుభకార్యాలు జరుగుతాయి. విదేశాలలో ఉన్నవారు స్వదేశం వచ్చి ఆనందంగా గడుపుతారు. విలాస వస్తువులు కొంటారు. ఊహించని ఆస్తి ప్రాప్తిస్తుంది. నటులు, సంగీతకారులకు, మీడియావారికి, నగల వ్యాపారులకు అనుకూలం. భాగస్వాములతో జాగ్రత్తగా ఉండాలి. రిలేషన్‌షిప్స్‌లో ఉండటం మంచిది కాదు. ప్రేమ వ్యవహారాలలో కూడా జాగ్రత్తగా ఉండాలి.

వీధి కుక్కలకు ఆహారం పెట్టడం, బీదవారికి దుప్పట్లు దానం చేయటం మంచిది. భృగు పాశుపత హోమం లేదా సుదర్శన హోమం చేయించుకోవటం మంచిది.

7, 16, 25 తేదీలలో జన్మించినవారిపై కేతు గ్రహ ప్రభావం ఉంటుంది. వీరికి తాత్విక చింతన, మానవాతీత శక్తులు ఉంటాయి. ఆధ్యాత్మికత మీద దృష్టి ఎక్కువగా ఉంటుంది. ఈ సంవత్సర సంఖ్య కూడా 2023(7) కేతు సంఖ్య. ఎవరికైనా జన్మ తేదీ, సంవత్సర సంఖ్య ఒక్కటిగా ఉన్నప్పుడు , వారిపై ఆ గ్రహ ప్రభావం సంపూర్ణంగా ఉంటుంది. వారు వారి రంగాలలో చక్కగా రాణిస్తారు. మంచి గుర్తింపు వస్తుంది. ఈ తేదీలలో పుట్టినవారు నర్సులు, వైద్యులు, డ్రగ్గిస్టులు, పురోహితులు, జ్యోతిషులుగా ఉంటారు. ఈ రంగాలలో ఉన్నవారికి ఈ సంవత్సరం అత్యంత లాభదాయకం అని చెప్పవచ్చు. విద్య, ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్ళాలనుకొనేవారి కోరిక నెరవేరుతుంది. పుణ్యక్షేత్ర దర్శనం జరుగుతుంది. వీరికి యోగా, ధ్యానం వంటి విషయాలపై మక్కువ ఎక్కువ అవుతుంది. ఈ సంవత్సరం వీరు వ్యాపారంలో రిస్క్ తీసుకోవటం మంచిది కాదు. ప్రేమ వ్యవహారాలలో తల దూర్చకుండా ఉంటే మంచిది. కోర్టులకి, పోలీస్ స్టేషన్స్‌కి వెళ్ళకుండా, సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవటం మంచిది. ఈ సంవత్సరం షేర్ మార్కెట్, స్పెక్యులేషన్‌కు దూరంగా ఉంటే మంచిది. వీరిలో అసాధారణ స్ఫురణ అధికంగా ఉండి ఆధ్యాత్మిక క్రమశిక్షణ పాటిస్తారు. వీరు వీరి రంగాలలో ప్రత్యేకమైన నైపుణ్యం సంపాదించి అందులో ప్రావీణ్యత సాధిస్తారు.

ఆంజనేయస్వామి ఆరాధన, గణపతి ఆరాధన వలన మెరుగైన ఫలితాలు పొందుతారు. దాన ధర్మాల వల్ల ఉపశమనం లభిస్తుంది.

8, 17, 26 తేదీలలో జన్మించినవారిపై శని ప్రభావం ఉంటుంది. ఇతరులకు సహాయ పడటం, అన్యాయాన్ని ఎదిరించడం వీరి లక్షణాలు. వీరిపై ఈ సంవత్సరం కేతు, బుధ, గురు గ్రహాల ప్రభావం ఉంటుంది. శని బుధ గ్రహాలు మిత్ర గ్రహాలు. అదే విధంగా శని, గురు గ్రహాలు కూడా మిత్ర గ్రహాలు. అందువలన వీరికి ఈ సంవత్సరం భౌతిక సంపదలు, అభీష్టసిద్ధి, విజయం ప్రాప్తిస్తాయి. నూతన ఉత్సాహం, శక్తి, మంచి గుర్తింపు, సంపద, కీర్తి లభిస్తాయి. ఇన్సూరెన్స్ నుంచి ధనం రావటం, ఇన్సూరెన్స్ రంగంలో ఉన్నవారికి మంచి ఆదాయం రావటం జరుగుతుంది. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆస్తులు కొంటారు. కోర్టు వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలి. గొప్పవారి పరిచయాలు కలుగుతాయి. ఏ రంగంలో ఉన్నవారికైనా ఈ సంవత్సరంలో మంచి ఫలితాలు ఉంటాయి. రాజకీయ నాయకులు చాలా క్లిష్టమైన ఎన్నికలలో కూడా విజయం సాధిస్తారు.

ఈ సంవత్సరంలో వీరిపై శని, కేతు, గురు, బుధ గ్రహాల ప్రభావం ఉండటం వలన వీరు రుద్రాభిషేకం, గణపతి, ఆంజనేయ, దక్షిణామూర్తి ఆరాధన వల్ల సత్ఫలితాలను పొందవచ్చు.

9, 18, 27 తేదీలలో జన్మించినవారిపై కుజ గ్రహ ప్రభావం ఉంటుంది. 2023 సంవత్సర సంఖ్య 7, కేతు సంఖ్య. జ్యోతిష శాస్త్ర ప్రకారం కేతువు, కుజుడు రెండూ ఒకే విధమైన ఫలితాలను ఇస్తాయి. అందువలన ఈ సంవత్సరం వీరికి మంచి సంవత్సరం అని చెప్పవచ్చు. ఈ సంవత్సర సంఖ్యలో ఉన్న 2,0,3 సంఖ్యలు చంద్ర, కేతు,బుధ, గురు గ్రహ ప్రభావాలను కలుగజేస్తాయి. కుజ గురు గ్రహ ప్రభావం వలన గురు మంగళ యోగం కలుగుతుంది. దీని వల్ల రియల్ ఎస్టేట్, మైనింగ్, మిలటరీ, పోలీస్ రంగాలలో ఉన్నవారికి మంచి సంవత్సరం. నిర్మాణం మధ్యలో ఆగిపోయినవి మరల మొదలయ్యి, పూర్తి అయ్యే అవకాశం ఉంది. ఈ సంవత్సరం పెండింగ్ పనులు అన్నీ పూర్తి అయ్యే అవకాశం ఉంది. కొత్త పనులు మొదలు పెట్టడానికి ఇది మంచి సమయం కాదు.

పైకి ధైర్యంగా కనిపించినా, లోలోపల పిరికిగా ఉంటారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలి. రిలేషన్‌షిప్స్‌లో ఉన్నవారికి అంత బాగోదు. మనీ మేనేజ్‌మెంట్‌లో జాగ్రత్త అవసరం. అనవసర వాద వివాదాలకు దూరంగా ఉండాలి. హనుమాన్, సుబ్రహ్మణ్య ఆరాధన చేయాలి. అంగారక పాశుపత హోమం చేయించుకుంటే మంచిది. రక్తదానం చేస్తే మంచిది.

గ్రహగతులు, వాటి ప్రభావాన్ని పరిశీలించి చూస్తే, ఈ సంవత్సరంలో అందరూ తగు ప్రయత్నంతో అభివృద్ధి పథంలో పయనిస్తారు. శుభకృత్ నామ సంవత్సరం తరువాత 2023లో వచ్చే శోభకృత్ నామ సంవత్సరం, సార్థక నామధేయంతో అందరికీ కొత్త శోభను తెచ్చి పెడుతుంది.



- మహమ్మద్ దావూద్
ఆస్ట్రో-న్యూమరో-గ్రాఫాలజిస్ట్
హైదరాబాద్.

పొగాకుపై మాండూస్ దెబ్బ

- తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు భారీగా పంట నష్టం
- మొక్కలు కుళ్లిపోయి వృథా అయిన పెట్టుబడి
- మళ్లీ మొక్కలు నాటేందుకు సిద్ధమవుతున్న రైతులు
- నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో 53,250 హెక్టార్లలో పొగాకు సాగు



మాండూస్ తుఫాన్ వర్షాలకు చనిపోతున్న పొగాకు మొక్కలు

పొగాకు రైతును మాండూస్ తుఫాన్ నిండా ముంచింది. భారీ వర్షాలకు మొక్కలు కుళ్లిపోయి పెట్టుబడి వృథా అయింది. ఖర్చులు పెరగడంతో మళ్లీ మొక్కలు నాటడం రైతులకు భారంగా మారింది. ఇది రైతులకు తీరని ఆవేదన మిగిలింది. ఈ ఏడాది పొగాకు సీజన్ ప్రారంభం నుంచి అన్నీ అనుకూలంగా ఉండడంతో రైతులు ఉత్సాహంగా పంట సాగు చేశారు. సకాలంలో వర్షాలు కురవడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ ఆశాజనకంగా ఉండడంతో నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో 53,250 హెక్టార్లలో పండించారు. అంతలోనే ఊహించని విధంగా వచ్చిన మాండూస్ తుఫాన్ కోలుకోలేని దెబ్బకొట్టింది. రెండు జిల్లాల్లో 25 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. రైతుల కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైంది.

కందుకూరు: పొగాకు బోర్డు ఒంగోలు రీజియన్ పరిధిలో నెల్లూరు, ప్రకాశం జిల్లాలు ఉన్నాయి. కందుకూరు–1, కందుకూరు–2, కలిగిరి, డీసీ పల్లి వేలం కేంద్రాలు నెల్లూరు జిల్లాలో ఉండగా, ప్రకాశం జిల్లా పరిధిలో ఒంగోలు–1, ఒంగోలు–2, వెల్లంపల్లి, టంగుటూరు, కొండపి, పొదిలి, కనిగిరి వేలం కేంద్రాలున్నాయి. రెండు జిల్లాల పరిధిలో మొత్తం 11 వేలం కేంద్రాలు ఉండగా, నల్లరేగడి నేలల (ఎస్‌బీఎస్) కింద 5, తేలిక నేలల (ఎస్ఎల్ఎస్) కింద 6 వేలం కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 2022–23 సీజన్‌కు సంబంధించి ఇప్పటి వరకు బోర్డు లెక్కల ప్రకారం 53,250 హెక్టార్లలో పొగాకు పంట సాగైంది. 2021–22 సీజన్‌లో 46,647 హెక్టార్లలో మాత్రమే సాగైంది. గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. గతేడాది పొగాకులో వచ్చిన లాభాలే అందుకు ప్రధాన కారణం కాగా, అంతర్జాతీయ మార్కెట్‌లో పొగాకుకు డిమాండ్ పెరగడం మరో కారణం. గతేడాది రైతులు ఊహించిన దాని కంటే అధికంగా ధరలు వచ్చాయి. కేజీ పొగాకు సరాసరి ధర రూ.175 నుంచి రూ.180 వరకు పలికింది. దీనికి తోడు ఈ ఏడాది బ్యారన్ పొగాకు సాగు పరిమితిని కూడా బోర్డు స్వల్పంగా పెంచింది. దీంతో రైతులు మిగిలిన పంటల కంటే పొగాకు సాగు వైపే అధికంగా మొగ్గు చూపారు. ఫలితంగా సాగు విపరీతంగా పెరిగింది. తుఫాన్ వల్ల వర్షాలు కురిసే నాటికి 90 శాతం రైతులు సాగు పూర్తి చేశారు. వర్షాలు పడకుండా ఉంటే సాగు విస్తీర్ణం ఇంకా పెరిగేది. ఈ ఏడాది ముందుగా సాగుచేసిన పొగాకు పంట ఆశాజనకంగా ఉంది. ముదురు తోటల్లో ఆకులు కొట్టుకొచ్చాయి కూడా. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది కూడా పొగాకు రైతుల పంట పండినట్టేనని అంతా భావించారు. కానీ, మాండూస్ తుఫాన్ అందరి అంచనాలను తలకిందులు చేసింది. నాలుగైదు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలు పంటను పూర్తిగా మింగేశాయి. కొట్టుడికి వచ్చిన ముదురు తోటల్లో ఆకు జిడ్డు కారిపోయి ఎందుకూ పనికిరాకుండా పోయింది. చెట్లు నేలనంటుకున్నాయి. లేత తోటలో నీరు నిలిచి అధిక తేమ వల్ల మొక్కలు చనిపోతున్నాయి.

25 వేల హెక్టార్లకుపైగా పంట నష్టం...

వర్షాల వల్ల దాదాపు 90 శాతం పొగాకు తోటలకు నష్టం వాటిల్లిందని రైతులు, రైతు సంఘాల నాయకులు ఆవేదన చెందుతున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. నష్టం అనేది వివిధ దశల్లో ఉంది. కొన్ని తోటలు పూర్తిగా పోతే, మరికొన్ని 50 శాతానికిపైగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితుల్లో 11 వేలం కేంద్రాల పరిధిలో 25 వేల హెక్టార్ల (62,500 ఎకరాలు)లో పంట దెబ్బతిన్నట్లు బోర్డు అధికారులు లెక్కలు తేల్చారు. వాటిలో తిరిగి మొక్కలు వేయాల్సిందేనని చెబుతున్నారు. అంటే మళ్లీ పొలాలు దున్నడం దగ్గర నుంచి సాగు ప్రారంభించాలి.

ఎకరాకు రూ.35 వేల వరకు నష్టం

ఇప్పటికే ఎకరాకు రూ.35 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టిన పెట్టుబడి వర్షార్పణమైందని రైతులు వాపోతున్నారు. మళ్లీ పంట సాగు చేయాలంటే పెట్టుబడి ఖర్చులు భరించలేమంటున్నారు. పొగాకు బోర్డు, కేంద్ర ప్రభుత్వం పరిధిలో పొగాకు పంట ఉండటంతో నష్టపరిహారం కూడా వచ్చే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో నష్టపోయిన రైతులను పొగాకు బోర్డు తరపున ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే రైతు సంక్షేమ నిధి నుంచి రూ.10 వేలు రుణంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నా.. అవి ఏమాత్రం చాలవని, బ్యాంకులు రుణాల రీషెడ్యూల్ చేసి కొత్త రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రూ.2 వేల వరకూ పెరిగిన నారు ధరలు

ప్రస్తుతం పొగాకు నారుకు డిమాండ్ ఏర్పడింది. దెబ్బతిన్న పంట స్థానంలో మరోసారి మొక్కలు వేసేందుకు రైతులు సిద్ధమవుతుండటంతో నిన్నటి వరకు రూ.1,000 ఉన్న నారు మూట ఒక్కసారిగా రూ.2,500 నుంచి రూ.3 వేల వరకు పెరిగింది. ఈ ప్రాంతంలో నారు తక్కువగా ఉండటం.. అదీ ముదురు నారు కావడంతో రాజమండ్రి నుంచి నారు తెచ్చుకునేందుకు రైతులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో అదనపు భారం పడుతోంది.

20 ఎకరాల్లో సాగు చేశా



ఈ ఏడాది 20 ఎకరాల్లో పొగాకు సాగు చేశా. వర్షాల వల్ల పంట దెబ్బతింది. ఐదు నుంచి ఆరు ఎకరాల్లో పూర్తిగా పోయింది. మిగిలిన తోటల్లో నష్టం కాస్త తక్కువగా ఉంది. పంట పోయిన తోటల్లో తిరిగి వేయాలంటే భారంగా మారుతోంది.

ప్రగడ రవికుమార్, పొగాకు రైతు, అయ్యవారిపల్లె

ఎకరాకు రూ.40 వేల పెట్టుబడి పెట్టాం



పొగాకు పంట సాగుకు దుక్కులు, కూలీలు, ఎరువుల ఖర్చు కింద ఇప్పటి వరకు ఎకరాకు రూ.40 వేల వరకు ఖర్చు చేశాం. వర్షాల వల్ల పెట్టిన పెట్టుబడి అంతా వృథా అయింది. పంటను పూర్తిగా కోల్పోయాం. పొగాకు రైతులను బోర్డు, కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి.

– కె.హనుమంతరావు, పొగాకు రైతు, వీవీ పాలెం

క్లుప్తంగా

అఫిలియేషన్ ఫీజు గడువులోపు చెల్లించాలి

నెల్లూరు (టౌన్): జూనియర్ కళాశాలల అఫిలియేషన్ ఫీజు గడువులోపు చెల్లించాలని ఆర్ఐఓ వరప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022–23కు సంబంధించి ఈనెల 4వ తేది, 2023–24కు సంబంధించి 10వ తేదీలోపు చెల్లించాలన్నారు. గ్రూపు ఛేంజ్, మీడియం ఛేంజ్, సెకండ్ లాంగ్వేజ్ ఛేంజ్, ఫొటో, సిగ్నేచర్‌లకు సంబంధించి మార్పులు ఈనెల 15వ తేదిలోపు బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, తాడేపల్లి, గుంటూరు వెళ్లి సరిచేయించుకోవాలన్నారు. కొన్ని జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర పరీక్ష ఫీజు కట్టించుకోవడం లేదని, బోర్డు నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ వసూళ్లు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, అలాంటి కళాశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఎక్కువ ఫీజు వసూలు చేస్తే చర్యలు

నెల్లూరు (టౌన్): పదో తరగతి పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు రూ.125 కంటే ఎక్కువ తీసుకున్నట్లుయితే అలాంటి పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి డీఈఓ సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు, కేజీబీవీ పాఠశా ల విద్యార్థులకు పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు నామినల్ రోల్‌ను డీఈఓ కార్యాలయంలో గాని, మరి ఏ ఇతర కార్యాలయంలో సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుంచి 18 వరకు జరగనున్నట్లు చెప్పారు. జిల్లా నుంచి పదో తరగతి పరీక్షలకు సుమారు 30వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

మర్రిపాడు: మండలంలోని చాబోలు గ్రామానికి చెందిన ఓ మహిళ విద్యుత్ షాక్‌తో శుక్రవారం రాత్రి మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సువార్తమ్మ (30) అనే మహిళ రాత్రి నిద్ర సమయంలో టేబుల్ ఫ్యాన్ స్విచ్ బోర్డుకు పెడుతుండగా విద్యుత్ తీగలు ఇనుప మంచానికి తగులుకున్నాయి. దాంతో మంచం మీద సువార్తమ్మ కూర్చోవడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు శనివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మద్యం షాపు సేల్స్‌మెన్ అరెస్ట్

మర్రిపాడు: మండలంలోని కృష్ణాపురం మద్యం షాపులో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తుండడంతో సేల్స్‌మెన్ మంచాల వెంకటాద్రిని ఉదయగిరి సెబ్ అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. ఉదయగిరి మండలంలోని లింగమనేనిపల్లి గ్రామానికి చెందిన మద్దిశెట్టి వెంకటేశ్వర్లు కృష్ణాపురం మద్యం షాపు నుంచి మద్యం తీసుకుని అక్రమంగా అమ్ముతున్నారనే సమాచారంతో ఉదయగిరి సెబ్ అధికారులు దాడులు నిర్వహించి 9 మద్యం బాటిళ్లు ఒక బైక్‌ను స్వాధీన పరుచుకున్నారు. మద్యం అమ్మేందుకు సూత్రధారి అయిన సేల్స్‌మెన్ మంచాల వెంకటాద్రిని కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

నెల్లూరు(క్రైమ్): ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ సీహెచ్ విజయారావు శనివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

వైద్యశాఖలో కిల్‌కారి కార్యక్రమం

- డీఎంహెచ్ఓ పెంచలయ్య

నెల్లూరు(అర్బన్): మాతా, శిశు సేవలను బలోపేతం చేసేందుకు వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం కిల్‌కారి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని డీఎంహెచ్ఓ పెంచలయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో నెల్లూరులో మాట్లాడారు. మాతా శిశు మరణాలు తగ్గించడానికి ఈ నూతన కార్యక్రమం ఉపయోగ పడుతుందన్నారు. తల్లీ, బిడ్డల సేవలను మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కిల్‌కారి మొబైల్ అకాడమీని ప్రారంభించిందన్నారు. ఒక సంవత్సరం వయస్సు కన్నా తక్కువ ఉన్న పిల్లల తల్లులు, గర్భిణుల మొబైల్ ఫోన్లకు వారానికి ఒక దఫా వాయిస్ మెసేజ్ వస్తుందన్నారు. గర్భిణులకు నాలుగోనెల నుంచి కాన్పు అయిన సంవత్సరం వరకు వారానికి ఒక వాయిస్ మెసేజ్ 0124458800 అనే నంబర్ నుంచి వస్తుందన్నారు. ఏ కారణం చేతనైనా వాయిస్ మెసేజ్ వినలేకపోతే 14423 నంబర్‌కు కాల్ చేసి వాట్సాప్ మెసేజ్ వినేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కాల్స్ ఉచితం అన్నారు. మాతృ , శిశు ఆరోగ్యసేవలు, వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ సేవలు నిమిత్తం సూచనలు, సలహాలు వాయిస్ మెసేజ్ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం గురించి పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణిగా పేరు నమోదు చేసుకోవాల్సిన సమయాలు, వ్యక్తిగత ఫోన్ నంబర్‌తో, వారి తల్లిదండ్రుల ఫోన్ నంబర్‌తో నమోదు చేయించుకోవాలన్నారు.

డీసీసీబీ వ్యాపార టార్గెట్ రూ.2 వేల కోట్లు

- రుణాలు రూ.1,700 కోట్లు
- డిపాజిట్లు రూ.528 కోట్లు లక్ష్యం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ సీఈఓ శంకర్‌బాబు

నెల్లూరు (వీఆర్సీసెంటర్): జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) 2023 మార్చి నాటికి రూ.2వేల కోట్ల వ్యాపార లావాదేవీలు పూర్తి అయ్యేలా టార్గెట్‌ను నిర్ణయించినట్లు డీసీసీబీ సీఈఓ డా.శంకర్‌బాబు అన్నారు. నగరంలోని గాంధీబొమ్మ వద్ద వున్న డీసీసీబీలో శనివారం ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో బ్యాంకును అన్ని విధాలుగా అగ్రగామిగా నిలపేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. బ్యాంకు రూ.2వేల కోట్ల వ్యాపార లావాదేవీలు చేయటం ద్వారా బ్యాంకు బి కేటగిరిలోకి వస్తుందని అన్నారు. అయితే ఇప్పటికే రూ.1,720 కోట్లు లావాదేవీలు పూర్తి అయ్యాయని, బ్యాంకు డిపాజిట్ల సేకరణ ద్వారా రూ.528 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకోగా ఇప్పటికే రూ.415 కోట్ల డిపాజిట్లు సేకరించిందన్నారు. అదేవిధంగా బ్యాంకు ద్వారా రూ.1,700 కోట్లు రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకోగా అందులో రూ.1,260 కోట్లు ఇప్పటికే రుణాలు ఇచ్చామన్నారు. అదేవిధంగా బకాయిదారుల నుంచి రావలసిన రుణాలను వసూలు చేసే రికవకీ రేటును 95 శాతంగా నిర్ణయించుకుని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. గృహ, వాహన, వ్యాపార, బంగారు ఆభరణాల రుణాలు విరివిగా అందిస్తు న్నామని అన్నారు. జిల్లాలో వున్న 80 సహకార సంఘాల్లో 44 సంఘాలు లాభాల్లో పయనిస్తున్నాయని, మరో 16 సంఘాలను లాభాల్లో పయనించేలా కార్యాచరణ రూపొందించామన్నారు. జిల్లాలోన్ని అన్ని సొసైటీలను కంప్యూటీకరణ చేయటం జరిగిందని రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లాలో వున్న 20 సంఘాల్లో బంగారునగలపై రుణాలు ఇస్తున్నామన్నారు. రైతులకోసం ద్విచక్రవాహనాల కొను గోలు కోసం రుణాలు, గృహనిర్మాణాల కోసం రుణాలు అందిచటంతోపాటు పొదుపు గ్రూపులకు విరివిగా రుణాలు ఇస్తున్నామన్నారు. నూతన సంవత్సరంలో అనుకున్న టార్గట్‌ను పూర్తి చేసి రానున్న కాలంలో బ్యాంకును ఎ కేటగిరిలోకి తీసుకొచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా బ్యాంకు అధికారులు,సిబ్బంది. రైతులు, ఖాతాదా రులకు నూతన సంవత్సర, సంక్రాతి శుభాకాంక్షలు తెలియచేశారు.

నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం

- బొకేలు, స్వీట్లతో కళకళలాడుతున్న అంగళ్లు



వివిధ రకాల పూలతో తయారవుతున్న బొకేలు



నెల్లూరు(అర్బన్): గడిచిన 2022 సంవత్సరానికి సంబంధించి తీపి, చేదు జ్ఞాపకాలకు వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2023 వేడుకలకు స్వాగతం పలుకుతూ నెల్లూరు నగరం సిద్ధమైంది. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని స్వీట్లు, పండ్ల దుకాణాల షాపుల వద్ద రద్దీ పెరిగింది. రకరకాల రుచులతో – రకరకాల ఆకృతుల్లో కేకులను దుకాణాల్లో తయారు చేస్తున్నారు. అధికారులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు, కళాకారులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి సైతం దిగుమతి అయిన పూలతో బొకేలు తయారవుతున్నాయి. స్థానిక పురమందిరంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు సైతం వివిధ ఆకృతులలో బొకేలు అందంగా తయారు చేస్తున్నారు. నగరంలోని పలు చర్చిలు సైతం విద్యుద్దీప కాంతులతో మెరిసి పోతున్నాయి. కోవిడ్‌తో పాటు ఇతర కష్టాలు నూతన సంవత్సరంలో తొలగిపోవాలని కోరుకుంటూ ప్రజలు స్వాగతం పలుకుతున్నారు.

పర్యావరణ హితం జూట్ బ్యాగులు



బ్యాగుల తయారీపై మహిళలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం



బ్యాగులను కుడుతున్న పద్మ

ప్లాస్టిక్ భూగర్భంలో అంత త్వరగా కలసిపోదు. ఇది ప్రకృతికి ప్రతికూలంగా మారుతుంది. ప్లాస్టిక్ వల్ల ప్రాణాంతకమైన క్యాన్సర్ వంటి రోగాల బారిన పడుతున్నాం. ప్రపంచంలోని అన్ని దేశాలు ప్లాస్టిక్‌ను నిర్మూలించాలని కంకణం కట్టుకున్నాయి. మన దేశం కూడా ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలని కార్యాచరణ ప్రారంభించగా, రాష్ట్ర ప్రభుత్వం అందుకు చర్యలు తీసుకుంటోంది. అయితే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులను తయారు చేసి పర్యావరణాన్ని కాపాడుతున్నానని తన వంతు తోడ్పాటు అందిస్తోంది పద్మ.

- ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వస్తువుల తయారీ
- బెళ్లూం పద్మ ముందడుగు.. పలువురికి ఉపాధి

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీకి చెందిన బెళ్లూం పద్మ జూట్ (జనపనార) బ్యాగులను గత సంవత్సరం నుంచి తయారు చేస్తోంది. కేవలం సోషల్ మీడియాకు చెందిన యూట్యూబ్‌లో నిత్యం జూట్ బ్యాగుల తయారీపై వీడియోలను చూస్తూ వాటిని తయారు చేసి పర్యావరణాన్ని కాస్తయినా కాపాడాలన్న మంచి ఆలోచనతో ముందడుగు వేసింది. ఇందుకు తన భర్త నుంచి పూర్తి సహకారం లభించింది. దీంతో ఇంట్లోనే బ్యాగుల తయారీకి అవసరమైన పనిముట్లు, యంత్రాలను కొనుగోలు చేసి బ్యాగులను తయారు చేస్తుంది.

కరోనాతో ఆలోచన

కరోనా వ్యాధికి ప్రధాన కారణం వాతావరణంలో వస్తున్న మార్పులేనని అంటున్నారు పద్మ. తన వంతు సహాయంగా పర్యావరణాన్ని కాపాడాలని, అందుకు ప్లాస్టిక్‌ను కొంతమైందికైనా దూరం చేసి వారికి ప్రత్యామ్నామంగా సంచులను తీసుకురావాలని ఆలోచన వచ్చిందని అంటున్నారు. దీంతోనే యూట్యూబ్‌లో పరిశీలించగా జూట్ బ్యాగుల తయారీని పరిశీలించింది. ఇది ప్లాస్టిక్ నివారణతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు వీలుంటుందని, అలాగే కాస్త ఆదాయం కూడా వస్తుందని ఆలోచించింది.

ఉపాధి అవకాశం

ఈ బ్యాగుల తయారీ సమయంలో పద్మ తనతో పాటు మరి కొంత మంది మహిళలకు ఉపాధి అవకాశం కల్పిస్తోంది. ఇంకా ఎవరైనా ఈ బ్యాగులను తయారు చేసుకుని జీవనోపాధికి బాటలు వేసుకోవాలని అనుకునే మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తోంది.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యత. ఇందులో భాగంగా ఇప్పటికే మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిర్మూలించడం చేస్తున్నాం. తన వంతుగా పర్యావరణాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో కొంతమైందికైనా ప్లాస్టిక్‌ను దూరం చేసేందుకే జూట్ బ్యాగ్‌లను తయారు చేసి విక్రయిస్తున్నా.

బెళ్లూం పద్మ

ప్రభుత్వం రుణ సదుపాయం

పొదుపు సంఘాల్లో సభ్యురాలుగా ఉన్న పద్మ బ్యాంకు లింకేజ్ ద్వారా ప్రభుత్వం అందించే రుణాన్ని పొందింది. దీనిని దుబారా ఖర్చులకు కాకుండా జీవనోపాధికి పనికోచ్చే విధంగా జూట్ బ్యాగుల తయారీకి ఖర్చు చేసింది. ఈ నగదుతో చెన్నై నుంచి జనపనార ముడి సరుకును కొనుగోలు చేసింది. ఆ సరుకుతో మహిళలు వినియోగించే పర్సు స్థాయి నుంచి దుస్తులు పెట్టుకుని ప్రయాణాలు చేసే పెద్ద స్థాయి బ్యాగుల వరకు తయారు చేసింది. వాటిని సాధారణ ప్రజలకు విక్రయిస్తోంది. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని కోరుకునే వారు పద్మకు ఫోన్ చేసి ఆర్డర్లపై బ్యాగులను తయారు చేయించుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా వివిధ ఫంక్షన్లు, శుభకార్యాల సమయంలో వివిధ ప్రాంతాల వారు బహుమతులను పద్మ చేసిన జూట్ బ్యాగులలోనే బంధువులు, స్నేహితులకు ఇస్తున్నారు.

ఎమ్మెల్సీ ఓటర్లుగా మరో అవకాశం

- నియోజకవర్గాల వారీగా తుది జాబితా విడుదల

నెల్లూరు(అర్బన్): పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. అంతేకాకుండా నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలను విడుదల చేశారు. జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 1,07,992 మంది ఓటర్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబందించి 8,300 ఓట్లను ఎన్నికల అధికారి, కలెక్టర్ చక్రధర్‌బాబు ఓకే చేశారు.

ఓటర్లుగా మరో అవకాశం

ప్రజాప్రాతినిధ్య చట్టం1950లోని సెక్షన్ 22, 22 నిబంధనల ప్రకారం నామినేషన్ దాఖలు చేసే చివరి తేదీ వరకు ఓటర్ల జాబితాల నిరంతర నవీకరణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే చివరి తేదీ 10 రోజుల ముందు వరకు ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు కోసం వచ్చిన అన్ని దరఖాస్తులను పరిగణిస్తామని, అభ్యంతరాలను పరిష్కరిస్తామని తెలిపారు. అందువల్ల అర్హత కలిగిన పట్టభద్రులు ఫామ్ 18లో, ఉపాధ్యాయులు ఫారమ్ 19లో తమ వివరాలు నింపి తగు ఆధారాలతో ఆర్‌డీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓలకు పూర్తి చేసిన ఫారమ్ ఇచ్చి తగు రసీదు పొందాలని సూచించారు.

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల ఓటర్లు

వ.సం	అసెంబ్లీ నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
1	కందుకూరు	8	9082	3994	01	13077
2	కావలి	9	9283	5104	01	14388
3	ఆత్మకూరు	7	6211	2836	02	9049
4	కోవూరు	7	7348	4363	01	11712
5	నెల్లూరు సిటీ	9	10471	7458	01	17930
6	నెల్లూరు రూరల్	19	14342	10098	01	24441
7	సర్వేపల్లి	6	5518	2890	01	8409
8	ఉదయగిరి	11	6495	2491	0	8986
	మొత్తం	76	68750	39234	08	107992

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లు

వ.సం	అసెంబ్లీ నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
1	కందుకూరు	5	415	206	0	621
2	కావలి	4	695	422	0	1117
3	ఆత్మకూరు	6	504	214	0	718
4	కోవూరు	5	558	297	0	855
5	నెల్లూరుసిటీ	01	731	576	0	1307
6	నెల్లూరు రూరల్	02	1477	1255	0	2732
7	సర్వేపల్లి	05	261	170	0	431
8	ఉదయగిరి	08	390	129	0	519
	మొత్తం	36	5031	3269	0	8,300


జూడో సంఘానికి నూతన కార్యవర్గం



ఆంధ్రప్రదేశ్ జూడో సంఘం నూతన కార్యవర్గం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ఆంధ్రప్రదేశ్ జూడో సంఘం నూతన కార్యవర్గాన్ని నగరంలోని ఆచారివీధిలోని ఓ హోటల్‌లో శనివారం రాత్రి ఎన్నుకున్నారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, జిల్లా ఒలింపిక్ సంఘం పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో చైర్మన్‌గా ఆనం రంగమయూర్ రెడ్డి, అధ్యక్షుడిగా ఆనం రామకిషోర్‌రెడ్డి, కార్యదర్శిగా బి.శ్రీధర్ (కర్నూలు), కోశాధికారిగా సి.కిరణ్‌కుమార్(చిత్తూరు), సీఈఓగా కెఎస్ బాబు(అనంతపురం), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాంబాబు(గుంటూరు) ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఆర్కే ఎతిరాజ్, జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి అరిగెల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితం.. నవ వసంతం



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



కలెక్టర్ చక్రధర్‌బాబు

నెల్లూరు (అర్బన్): నూతన సంవత్సరం 2023 సరికొత్త శుభాలతో ప్రజల జీవితం నవ వసంతం కావాలని రాష్ట్ర ప్రజలకు వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని అభిలాషించారు. విస్తారంగా వర్షాలు కురిశాయని, అన్నదాతలకు పంటలు బాగా పండి ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

జిల్లా అభివృద్ధిలో ముందుండాలి : కలెక్టర్

నూతన సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల అభివృద్ధిలో ముందుండాలని కలెక్టర్ చక్రధర్‌బాబు కోరుకుంటూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికే అన్ని రంగాల్లో జిల్లా ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తితో జిల్లా అధికార యంత్రాంగం పనిచేసి ప్రభుత్వ సంక్షేమ- అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలన్నారు. జలాశయాల నిండుగా నీరుందని అన్నదాతలకు రెండు పంటలు పుష్కలంగా పండాలని కోరుకున్నారు. నూతన సంవత్సరంలో ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

ప్రజలకు వేమిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నెల్లూరు (సెంట్రల్): జిల్లా ప్రజలకు రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

108లో మహిళ ప్రసవం



108లో ప్రసవించిన బిడ్డతో బాలింత

సోమశిల: మండలంలోని పడమటికంభంపాడుకు చెందిన బొమ్మల రుషిత శనివారం రాత్రి 108 వాహనంలోనే మగబిడ్డను ప్రసవించింది. పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అనంతసాగరం 108 వాహన సిబ్బందికి సమాచారం అందించారు. నిండుగర్భిణిని ఆత్మకూరు ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మండలంలోని అలుగువాగు సమీపంలో నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది కాన్పు చేశారు. ఈ సందర్భంగా ఈఎన్‌టీ ఫణికుమార్, పైలట్ నరసింహారెడ్డికి ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

సమగ్రశిక్షలో పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నెల్లూరు (టౌన్): జిల్లాలోని సమగ్రశిక్ష కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు ఫారిన్ సర్వీస్ టరమ్స్ అండ్ కండీషన్స్ డిప్యూటేషన్ పద్ధతిన పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ (సీఎంఓ), అసిస్టెంట్ అకడమిక్ మానటరింగ్ ఆఫీసర్ (అసిస్టెంట్ ఏఎంఓ ఉర్దూ), అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి గల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ (పాఠశాల విద్యాశాఖలో పనిచేసే వారు మాత్రమే) అర్హులన్నారు. 2022 అక్టోబర్ 1వ తేదినాటికి 50ఏళ్లు లోపు వయస్సు ఉండాలన్నారు. దరఖాస్తులను సమగ్రశిక్ష కార్యాలయంలో ఈనెల 6వ తేదీలోపు విద్యార్హత సర్టిఫికెట్లు, మార్కులు జాబితాలు, అనుభవం, ఇతర అన్ని సర్టిఫికెట్లను జతపరిచి స్వయంగా కార్యాలయానికి వచ్చి అందజేయాలన్నారు.